


● జనపాతం



6

పశ్చిమ ఎన్టీఆర్ జిల్లాలోని గొట్టుముక్కల జలపాతానికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు. చుట్టూ అడవి.. అక్కడక్కడ గొండలు.. వాటిపై నుంచి జాలువారుతున్న నీటిని చూసి ప్రకృతి ప్రేమికులు పరవశించిపోయారు. జలపాతం కింద స్నానాలు చేస్తూ, బండలపై ప్రవహిస్తున్న నీటిలో జారుతూ సందడి చేశారు.

● జనకడలి



హంసలదీవికి పర్యాటకులు ఆదివారం పోటెత్తారు. కుటుంబ సమేతంగా సముద్ర స్నానాలు చేస్తూ సందడి చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బీచ్ అందాలను ఆస్వాదించారు. విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ నుంచి పర్యాటకులు భారీగా తరలివచ్చారు.

జోగి అనుచరుల ఘరానా మోసం

గత వైసీపీ పాలనలో మాజీ మంత్రి జోగి రమేశ్ అనుచరులు ఘరానా మోసానికి పాల్పడ్డారు. ఇంతేరులో ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపి విక్రయించేందుకు ప్రయత్నించారు. 30 ఎకరాలను బేరం పెట్టి నరసాపురానికి చెందిన రొయ్యల వ్యాపారి నుంచి రూ.38 లక్షలు వసూలు చేశారు. అది ప్రభుత్వ భూమి అని తెలియడంతో నగదు తిరిగి ఇవ్వాలని కోరిన వ్యాపారిని రెండేళ్ల పాటు తిప్పించుకున్నారు. గట్టిగా అడిగితే ఇచ్చేదిలేదని బెదిరింపులకు దిగారు. దీంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. జోగి అనుచరులు ఐదుగురిపై ఈ నెల 13న కేసు నమోదు చేశారు.

ఇంతేరులో ప్రభుత్వ భూమిని ప్రైవేటు భూమిగా చూపి విక్రయించేందుకు యత్నం

ఎకరం రూ. 3 లక్షలే అంటూ 30 ఎకరాలకు బేరం

- నరసాపురానికి చెందిన రొయ్యల వ్యాపారి నుంచి రూ.38 లక్షలు వసూలు
- ప్రభుత్వ భూమని తెలియడంతో నగదు వెనక్కి తిరిగి ఇవ్వమన్న వ్యాపారి
- రెండేళ్లు తిప్పుకుని ఇవ్వకుండా బెదిరింపులకు దిగిన వైసీపీ నేతలు
- ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు
- కృత్తివెన్ను జెడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి, జోగి ప్రైవేటు సెక్రటరీ పులగం శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు వైదాని వెంకటరాజు, మైలా రమేష్, మైలా మహేష్‌రాజుపై ఈ నెల13న కేసు నమోదు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం : మాజీ మంత్రి జోగి రమేశ్ అనుచరులపై కృత్తివెన్ను పోలీస్‌స్టేషనలో కేసు నమోదైంది. కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములుగా చూపి విక్రయిస్తామని నమ్మించి, పెద్దమొత్తంలో నగదు తీసుకుని మోసం చేసిన ఘటనపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ నెల 13న కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ఇచ్చిన హామీతో ఆయన అనుచరుల ఖాతాలకు నగదు ఎప్పుడెప్పుడు, ఎంతమేర చెల్లింపులు చేసిందీ వివరాలతో సహా పోలీసులకు నరసాపురానికి చెందిన రొయ్యల వ్యాపారి తమ్ము కల్యాణ్‌కుమార్ అందజేశారు.

కృత్తివెన్ను జెడ్పీటీసీ సభ్యురాలితో పాటు మరో నలుగురిపై కేసు

రొయ్యల వ్యాపారి తమ్ము కల్యాణ్‌కుమార్ ఫిర్యాదుతో కృత్తివెన్ను పోలీసులు ఐదుదురిపై 420, 386, 506 ఆర్/డబ్ల్యూ ఐసీపీసెక్షన్‌ల కింద కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి జోగి రమేశ్ ప్రైవేటు సెక్రటరీ పులగం శ్రీనివాసరెడ్డి, కృత్తివెన్ను మండల జెడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి, మైలా రమేష్, వైసీపీ కృత్తివెన్ను మండల నాయకుడు వైదాని వెంకటరాజు, మైలా మహేష్‌రాజుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పులగం శ్రీనివాసరెడ్డి ఇంతేరు గ్రామంలోని సర్వే నెంబరు 94లోని 30 ఎకరాల ప్రభుత్వ భూములను తన పేరున ఉన్నట్లుగా నకిలీ పత్రాలు సృష్టించాడు. ఈ భూములను ఎకరం రూ.3లక్షలకే విక్రయిస్తానని బేరం పెట్టాడు. అప్పట్లో మంత్రిగా ఉన్న జోగి రమేశ్‌తో చెప్పించి భూములను రిజిస్ట్రేషన్ చేయిస్తామని నమ్మించి నరసాపురానికి చెందిన తమ్ము కల్యాణ్‌కుమార్ నుంచి లక్షలాది మిగతా 6లో..



మైలా రత్నకుమారి



మైలా రమేష్



మైలా మహేశ్‌రాజు



వైదాని వెంకటరాజు

తెరవెనుక జరిగింది ఇదీ

కృత్తివెన్ను మండలం ఇంతేరు గ్రామంలో సర్వే నెంబరు 94లోని ప్రభుత్వ భూమిని 2021 నుంచి జోగి రమేశ్, ఆయన ప్రైవేటు పీఏ శ్రీనివాసరెడ్డి, కృత్తివెన్ను మండల వైసీపీ నాయకుడు వెంకటరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు మైలా రత్నకుమారి తదితరుల కనుసన్నల్లో విక్రయిస్తూ వచ్చారు. ఇంతేరులో ప్రైవేటు భూమి 30 ఎకరాలు ఉందని, ఎకరం కేవలం రూ.3లక్షలకే విక్రయించేందుకు బేరం పెట్టారు. పెడనలోని నాటి ఎమ్మెల్యే కార్యాలయానికి తీసుకువెళ్లి ఈ భూమి విక్రయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే అప్పటి ఎమ్మెల్యే జోగి చూసుకుంటారని కూడా చెప్పించారు. భూమి కొనుగోలు చేసిన తర్వాత ఏమైనా ఇబ్బందులు వస్తే తాను చూసుకుంటానని మాజీ మంత్రి జోగి తమతో చెప్పారని బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

భక్తజనకీలాద్రి



ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం చివరి ఆదివారం కావడంతో క్యూలైన్లు కిక్కిరిశాయి. అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని భక్తులు పరవశించిపోయారు. భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అంతరాలయ దర్శనాలను ఈవో శీనానాయక్ రద్దు చేశారు. అన్ని వీఐపీ, సిఫార్సు దర్శనాలను కూడా తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏఈవో గంగాధర్‌తో కలిసి ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. -(ఆంధ్రజ్యోతి-ఇంద్రకీలాద్రి)

కల్తీ మద్యం స్కామ్‌లో జోగి రమేశ్‌కు జైలు తప్పదు

మంత్రి కొల్లు రవీంద్ర

భక్తులతో పోటెత్తిన మోపిదేవి ఆలయం

- ఒక్కరోజు రూ.10.72 లక్షల ఆదాయం

విజయ అభివృద్ధికి శ్రమించిన మండవ

- జానకి రామయ్య సంతాప సభలో పలువురు వక్తలు

6

ఇక ప్రజా సేవలో ఆశా కిరణ్

రాధా-రంగా మిత్రమండలి బలోపేతంపై దృష్టి

- సోదరుడు రాధాతో కలిసి ప్రయాణం.. దారులు వేరైనా గమ్యం ఒకటేనని వ్యాఖ్య
- రాజకీయ ప్రవేశంపై కొన్నాళ్లు ఆగాల్సిందే!



(ఆంధ్రజ్యోతి, విజయవాడ): వంగవీటి మోహన రంగా కుమార్తె ఆశా కిరణ్ తన రాజకీయ జీవితంపై అభిమానులు, శ్రేయోభిలాషులను సస్పెన్స్‌లో పెట్టారు. ప్రస్తుతానికి ప్రజాజీవితంలోకి అడుగు పెట్టానని.. ప్రజా సేవే పరమావధిగా ముందుకు వెళతానని స్పష్టతనిచ్చారు. రాజకీయ ప్రవేశానికి సంబంధించి మాత్రం ఇప్పుడే చెప్పలేనని.. రాధా-రంగ మిత్ర మండలి నాయకులతో చర్చించిన తర్వాత భవిష్యత్తులో ప్రకటిస్తానని చెప్పారు. సోదరుడు రాధా, తన దారులు వేరైనా గమ్యం ఒకటేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు కూడా చేశారు. ప్రజా జీవితంలోకి వచ్చిన తాను రాధా - రంగా మిత్రమండలి మధ్య ఉన్న గ్యాప్‌ను సరిచేసే అంశంపై దృష్టి సారించినట్టు చెప్పారు. ఇదే సందర్భంలో తాను కాపు సామాజిక వర్గానికే కాకుండా అన్ని వర్గాలకు ప్రతినిధిగా ఉంటానన్న సంకేతాన్ని కూడా ఇచ్చారు. నాన్న కులం, మతం ఎప్పుడూ మిగతా 6లో..

చెన్నుపాటి శ్రీను ప్రోత్సాహం!

వంగవీటి మోహనరంగా కుమార్తె ఆశా కిరణ్ ప్రజా జీవితంలోకి రావటం వెనుక రాధా - రంగా మిత్రమిండలి వ్యవస్థాపకుడు చెన్నుపాటి శ్రీను ఉన్నట్టు సమాచారం. ప్రజా జీవితంలోకి రావాలన్న ఆకాంక్షను ఆశా కిరణ్ వ్యక్తం చేయటంతో ఆయన వెన్నుతట్టి ప్రోత్సహించినట్టు తెలిసింది. రాధా మిత్ర మండలిని వంగవీటి మోహన రంగా స్థాపించారు. రంగా చనిపోయిన తర్వాత రాధా - రంగా మిత్ర మండలిని చెన్నుపాటి శ్రీనివాస్ ఏర్పాటు చేశారు. రాధా, రంగా అభిమానులు, శ్రేయోభిలాషులు మిత్రమండలి తరపున సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. రాధా - రంగ మిత్రమండలి నాయకులతో చర్చించిన తర్వాతే రాజకీయ రంగ ప్రవేశంపై ప్రకటన ఇస్తానని చెప్పటం ద్వారా చెన్నుపాటి శ్రీను తెర వెనుక కీలక పాత్ర పోషిస్తున్నారన్నది తెలుస్తోంది.

పికప్‌కు, ప్యాకప్!



ఆర్టీసీ పార్శిల్ డోర్ డెలివరీకి గ్రహణం

ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగంలో ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన డోర్ పికప్ - డోర్ డెలివరీ పార్శిల్ స్కీమ్‌కు కాంట్రాక్టు సంస్థ మంగళం పాడింది. ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా బుక్ చేసుకునేవారు డోర్ పికప్, డెలివరీ ఆప్షన్ ఎంచుకున్నా సదరు సంస్థ ప్రతినిధులు వెళ్లడం లేదు. దీంతో వినియోగదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. విధి లేక బస్‌స్టేషన్‌కు వచ్చి పార్శిల్ ఇచ్చి, తీసుకెళ్తున్నారు. దీనిపై అధికారులకు ఫిర్యాదు చేస్తున్నారు.

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంట్రాక్టు సంస్థ
- పార్శిల్ పికప్ చేసుకోవడానికి వెళ్లని ప్రతినిధులు
- విధిలేక బస్‌స్టేషన్‌కు వచ్చి ఇస్తున్న వినియోగదారులు
- డోర్ డెలివరీ చేయకుండా తాత్సారం
- పాయింట్‌కు వచ్చి పార్శిల్ తీసుకెళ్లాల్సిన దుస్థితి
- అధికారులకు ఫిర్యాదు చేస్తున్న వినియోగదారులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ): రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ)లో లాజిస్టిక్స్ విభాగాన్ని మరింత బలోపేతం చేసేందుకు, వినియోగదారులకు మరింత చేరువ కావటానికి డోర్ పికప్- డోర్ డెలివరీ స్కీమ్‌ను అధికారులు ప్రవేశపెట్టారు. లాజిస్టిక్ పార్శిల్స్, కార్గో రవాణాకు సంబంధించిన నిర్వహణ కాంట్రాక్టును దక్కించుకున్న కాంట్రాక్టు సంస్థకే డోర్ పికప్ - డోర్ డెలివరీని కూడా అప్పగించారు. దీనికి వినియోగదారుల నుంచి అదనంగా చార్జీ వసూలు చేస్తారు. వినియోగదారుల నుంచి ముక్కుపిండి చార్జీలు వసూలు చేస్తున్న కాంట్రాక్టు సంస్థ డోర్ పికప్ చేయటం లేదని, డోర్ డెలివరీ అస్సలు చేయటం లేదని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. ఆర్టీసీలో లాజిస్టిక్స్‌ను ప్రవేశ పెట్టిన అనతికాలంలోనే బహుళ ప్రజాదరణ పొందింది. ఆర్టీసీకి భారీ సంఖ్యలో బస్సులు ఉండటం.. దూర ప్రాంతాలకు సైతం అదే రోజున గంటల వ్యవధిలోనే పార్శిల్స్ రవాణా మిగతా 6లో..

కాంట్రాక్టు సంస్థ నిర్లక్ష్యం

ప్రస్తుతం లాజిస్టిక్స్ నిర్వహిస్తున్న సంస్థకే ఈ బాధ్యతలను అప్పగించారు. వాస్తవానికి ఈ కాంట్రాక్టు సంస్థ సాధారణ లాజిస్టిక్స్ విభాగాన్నే సరిగా నిర్వహించటం లేదు. మ్యాన్ పవర్‌ను తగినంతగా ఉపయోగించకపోవటం వల్ల.. బస్‌స్టేషన్ కార్గో బుకింగ్ పాయింట్‌కు వచ్చే వారు గంట, రెండు గంటలు వేచి చూడాల్సి వస్తోంది. సాధారణ నిర్వహణ బాధ్యతలనే సక్రమంగా నిర్వహించని సంస్థకు 'డోర్ పికప్ - డోర్ డెలివరీ' బాధ్యతలు అప్పగించటంతో సమస్య తలెత్తింది. డోర్ పికప్‌ను ప్రారంభంలో కొద్ది రోజులు ప్రవేశపెట్టిన కాంట్రాక్టు సంస్థ ఆ తర్వాత చేతులెత్తేసింది. సిబ్బందిని కుదించటంతో సాధారణ విధులు నిర్వహించటానికే కష్టమైపోతోంది. దీంతో డోర్ పికప్‌ను వదిలేశారు.

దీనార్స్‌లో జీరో

అద్విక కేసులో దుబాయి ఖాతాలు తెరిపించిన పోలీసులు

- ఏ ఖాతాలోనూ కనిపించని నిల్వలు
- కొత్తగా రూ.30 కోట్ల ఆస్తుల గుర్తింపు
- వాటిలో రూ.15 కోట్ల ఆస్తుల జప్తు
- అవన్నీ హైదరాబాద్‌లోనే...



(ఆంధ్రజ్యోతి - విజయవాడ): అద్విక ట్రేడింగ్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ ముసుగులో దాని ఎండీ తాడేపల్లి శ్రీవెంకట ఆదిత్య ప్రజల నుంచి వసూలు చేసిన డబ్బులను పంపినట్టుగా భావిస్తున్న దీనార్ ఖాతాలను పోలీసులు ఆదివారం తెరిపించారు. కస్టడీ విచారణలో భాగంగా ఆదిత్యతో ఈ ఖాతాలను తెరిపించినట్టు తెలిసింది. అందులో పోలీసులకు ఎలాంటి నిల్వలు కనిపించలేదు. దుబాయిలో ఉన్న ఫారెక్స్ ట్రేడింగ్ కంపెనీలకు ఆదిత్య ఇక్కడి నుంచి డబ్బులను పంపాడని పోలీసులు ఇప్పటికే నిర్ధారించారు. వాటిలో కబానా ఒకటి. ఇది కాకుండా దీనార్ ఖాతాలను తెరిచినట్టు గుర్తించారు. వాటిని తెరిపించి చూడగా ఎలాంటి ప్రయోజనం కనిపించలేదు. అద్విక మిగతా 6లో..

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్, కుంబకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద రీ-టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

రుణగ్రహీతలు/హామీదారులు : నం.1) M/s సావిత్రి ష్రింప్స్, డి.నం.10-149/ఎఫ్3, రాజేంద్ర నగర్, 2వ లైన్, ఆర్‌టివో కార్యాలయం సమీపాన, గుడివాడ, కృష్ణా జిల్లా-521301, నం.2) శ్రీ కనుమూరి ప్రసాద్ తండ్రి కనుమూరి సత్యనారాయణ రాజు, ఇం.నం.3-3-31ఎ, ఫ్లాట్ నం.313, విశాల్ టవర్స్, భాగమీర్, రామాలయం సమీపాన, కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ-500072. మరియు శ్రీ కనుమూరి ప్రసాద్, తండ్రి కనుమూరి సత్యనారాయణ రాజు, డి.నం.10-149/ఎఫ్3, రాజేంద్ర నగర్, 2వ లేన్, ఆర్‌టివో కార్యాలయం సమీపాన, గుడివాడ, కృష్ణా జిల్లా-521301. నం.3) శ్రీమతి కనుమూరి కృష్ణ కుమారి, భర్త కనుమూరి ప్రసాద్, ఇం.నం.3-3-31ఎ, ఫ్లాట్ నం.313, విశాల్ టవర్స్, భాగమీర్, రామాలయం సమీపాన, కూకట్ పల్లి, హైదరాబాద్, తెలంగాణ- 500072. మరియు శ్రీమతి కనుమూరి కృష్ణ కుమారి, భర్త కనుమూరి ప్రసాద్, డి.నం.10-149/ఎఫ్3, రాజేంద్రనగర్, 2వ లైన్, ఆర్‌టివో కార్యాలయం సమీపాన, గుడివాడ, కృష్ణా జిల్లా-521301, నం.4) శ్రీ కనుమూరి సుబ్బరాజు, తండ్రి సూర్యనారాయణ రాజు, డి.నం.7-158, మెయిన్ రోడ్, బాపులపాడు, కృష్ణా జిల్లా- 521105 నుండి 13.11.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, ఏమైనా ఇతర బకాయితో కలిపి 12.11.2025 నాటికి రూ.3,25,17,325/- (రూపాయలు మూడు కోట్ల ఇరవై ఐదు లక్షల పదిహేడు వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002 క్రింద సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే రీ-టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంక్‌కు తనఖా పెట్టబడిన స్థిరాస్తి

షెడ్యూలు-బి: (శ్రీ కనుమూరి సుబ్బరాజు, తండ్రి సూర్యనారాయణ రాజుకు చెందిన ఆస్తి)
ఐటమ్ నం. 1: కనుమోలు సబ్-రిజిస్ట్రేషన్ కార్యాలయం, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం మరియు గ్రామపంచాయితీలో విజయవాడ రోడ్ వద్ద అసెస్‌మెంట్ నం.లు 4764/బి, మరియు 1489/బి, డోర్ నం. 12-11తో ఆర్.ఎస్. నం. 134/2 మరియు 134/3ఎ వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోవు సూపర్ స్ట్రక్చర్ మరియు ప్రస్తుతం ఉన్న 363 చ.గ.లు లేదా 0.07 1/2 సెంట్ల భవనం మరియు భూమి యావత్తు. **సరిహద్దులు(పాత డి. నం. 7-158): తూర్పు:** గొల్లపల్లి ధనలక్ష్మి స్థలం 89 లింకులు, **దక్షిణం:**కనుమూరి సీతారామ రంగరాజు స్థలం 81 లింకులు, **పశ్చిమం:** అల్లా దేవేంద్ర రావు స్థలం 97 లింకులు, **ఉత్తరం:** కాజా సుధాకర్ రావుకు చెందిన స్థలం 83 లింకులు. **ఐటమ్ నం. 2:** కనుమోలు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయం, బాపులపాడు మండలం, బాపులపాడు గ్రామం మరియు గ్రామ పంచాయితీలో విజయవాడ రోడ్ వద్ద ఆర్.ఎస్. నం. 134/2 వద్ద భవిష్యత్తులో దానిపై నిర్మించబోవు సూపర్ స్ట్రక్చర్ మరియు 58.00 చ.గ.ల విస్తీర్ణ ఖాళీ స్థలం, భూమి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** విక్రేతకు చెందిన స్థలం 49 అ.లు. **దక్షిణం:**కనుమూరి సుబ్బరాజుకు చెందిన స్థలం 9 అ.లు. **పశ్చిమం:** లాజా సుధాకర్ రావుకు చెందిన స్థలం 49 అ.లు. **ఉత్తరం:** 9 అ.ల వెడల్పు సొంత బజార్ 9. అ.లు.

రిజర్వు ధర: రూ. 2,80,00,000/-
(రూపాయలు రెండు కోట్ల ఎనభై లక్షలు మాత్రమే)

రీ-వేలం వివరాలు

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
04-12-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం.11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణ - 521301. ఫోన్ నం.08674-243571, సెల్ నం.లు: 9394212125, 8925876329

రీ-టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, గుడివాడ శాఖ, డి.నం.11/218, మొదటి అంతస్తు, నేని ప్లాజా, ఏలూరు రోడ్, గుడివాడ, కృష్ణ - 521301 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీలు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరిచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్ నం.08674-243571, సెల్ నం.లు: 9394212125, 8925876329 లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. అమ్మకం సాధారణంగా ముగింపు టెండర్ల రూపంలోనే ఉంటుంది. అధీకృత అధికారి అతని విచక్షణ మేరకు టెండరు ప్రక్రియ ముగింపు సమయంలో స్వీకరించబడిన దానికన్నా అత్యధిక బిడ్‌ను కోట్ చేయుటకు ఆసక్తి వ్యక్తం చేసిన బిడ్డర్ల మధ్య బహిరంగ వేలం నిర్వహించవచ్చును మరియు అటువంటి సందర్భంలో అత్యధిక బిడ్ వేసిన వ్యక్తికే అమ్మకం సంక్రమిస్తుంది. అయితే అమ్మకం సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ నిర్ధారణకు లోబడి ఉంటుంది. 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. లేనిచో ముందుగా డిపాజిట్ చేసిన 25% మొత్తం స్వాధీనం చేసుకొనబడుతుంది. 8. ఇందులో నిర్దిష్టపరచిన కాలపరిమితిలోగా మొత్తం అమ్మకం ప్రతిఫలం అందుకున్న తరువాత మాత్రమే గెలుపొందిన కొనుగోలుదారు పేరు మీద అమ్మకం సర్టిఫికేట్‌ను అధీకృత అధికారి జారీ చేస్తారు. 9. చట్టం క్రింద వర్తించు విధంగా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజులు వంటి కన్వేయన్స్ కొరకు చెల్లించాల్సిన చార్జీలు/ఫీజులు గెలుపొందిన కొనుగోలుదారు భరించవలసి ఉంటుంది. 10. ప్రభుత్వానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరియు స్థానిక సంస్థలకు బకాయిలు ఉన్న ఏవేని చట్టబద్ధ బకాయిలు (న్యాయపరంగా ఇంటి పన్ను, విద్యుత్ చార్జీలు మరియు ఇతర బకాయిలు) TDS, GST గెలుపొందిన బిడ్డర్ చెల్లించాలి. 11. ఎటువంటి కారణం తెలియజేయకుండా బిడ్లను అంగీకరించు లేదా తిరస్కరించు లేదా అమ్మకాన్ని వాయిదా వేయు లేదా రద్దు చేయు అన్ని అధికారాలు అధీకృత అధికారి కలిగి ఉన్నారు.

ప్రదేశం : కుంబకోణం, తేది : 14.11.2025 — అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంబకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287
టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



ఆలయం వెలుపల బారులు తీరిన భక్తులు

భక్తులతో పోటెత్తిన సుబ్బారాయుడి ఆలయం

» ఒక్కరోజు రూ.10.72 లక్షల ఆదాయం

మోపిదేవి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆదివారం ప్రత్యేకత కావటంతో పలు ప్రాంతాల నుంచి భక్తులు బారులు తీరారు. నాగపుట్టలో పాలుపోసి స్వామివారిని దర్శించుకుని విశేషపూజలు చేశారు. నాగవల్లి వృక్షం వద్ద ముడుపులు కట్టి మొక్కుబడులు చెల్లించుకున్నారు. వివిధ సేవా రుసుముల ద్వారా ఆదివారం ఒక్కరోజే రూ.10,72,046లు ఆదాయం సమకూరినట్టు ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు తెలిపారు.



జాతీయ రహదారిపై వాహనాల కోసం ఎదురుచూస్తున్న భక్తులు

భక్తుల అవస్థలు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానానికి విచ్చేసిన భక్తులు కొంత అవస్థలు ఎదుర్కొవాల్సి వచ్చింది. వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు మోపిదేవి ప్రధాన కూడలికి అనుమతించకపోవటంతో జాతీయ రహదారిపైనే కిలోమీటర్ దూరంలో నిలిపివేశారు. ఆలయానికి అంతదూరం భక్తులు నడిచి వెళ్లాల్సి రావటంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సమస్యను పరిష్కరించడానికి అధికారులు ఉచిత వాహన సౌకర్యం కల్పించాలని భక్తులు కోరుతున్నారు.



సుబ్బారాయుడిని దర్శించుకున్న సీఐడీ ఎస్పీ

మోపిదేవి వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామిని సీఐడీ ఎస్పీ చక్రవర్తి కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి అధికారులు, అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆలయ పర్యవేక్షకులు స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.



క్షీర విప్లవ సారథి ఆంధ్ర కురియన్ జానకిరామయ్య పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న విజయ డెయిరీ చైర్మన్ చలసాని, పాలకవర్గసభ్యులు

విజయ అభివృద్ధికి శ్రమించిన మండవ

» సంతాప సభలో పలువురు వక్తలు

గన్నవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : పాడి రైతుల సంక్షేమానికి నిరంతరం కృషి చేయడంతో పాటు విజయ డైయిరీని అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన యోధుడు మండవ జానకి రామయ్య అని పలువురు వక్తలు పేర్కొన్నారు. గన్నవరం ఎస్‌ఎం కన్వెన్షన్‌లో కృష్ణామిల్క్ యూనియన్ మాజీచైర్మన్ మండవ జానకిరామయ్య సంతాప సభ చైర్మన్ చలసాని ఆంజనేయులు అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఆర్థిక ఒడిదుడుకులతో ఉన్న సంస్థను లాభాల బాటలోకి నడిపించిన ఘనత మండవకే దక్కుతుందన్నారు. జానకి రామయ్యను ఆంధ్ర కురియన్‌గా పిలిచేవారన్నారు. తొలుత మండవ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం 'క్షీర విప్లవ సారథి-ఆంధ్ర కురియన్ మండవ జానకిరామయ్య' పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమానికి విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, మాజీమంత్రి, మాజీ ఎంపీ వడ్డే శోభనాద్రీశ్వరరావు, టీడీపీ అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణప్రసాద్, కరీంనగర్ డెయిరీ చైర్మన్ సీహెచ్ రాజేశ్వరరావు, సీబీఎస్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు మానం బ్రహ్మయ్య, యూనియన్ ఎండీ కొల్లి ఈశ్వరబాబు, మండవ వాసు, పాలకవర్గ సభ్యులు, కుటుంబసభ్యులు హాజరై నివాళులు అర్పించారు.



హరివిల్లు శంకుస్థాపన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

అభివృద్ధికి దోహదం.. హరివిల్లు ప్రాజెక్టులు

» ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రజలకు అందుబాటు ధరలో ఆధునిక సౌకర్యాలతో ఇళ్లను అందించాలనే హరివిల్లు సంస్థ ప్రయత్నం అభినందనీయమని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం ఉయ్యూరు మండలం గండిగుంటలో హరివిల్లు సంస్థ నిర్మించనున్న గృహాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గండిగుంట ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతోందని, హరివిల్లు గ్రీన్ విస్తారా వంటి ప్రాజెక్టులు అభివృద్ధికి మరింత దోహదం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సంస్థ చైర్మన్ వేములపల్లి లక్ష్మణ్ చౌదరి మాట్లాడుతూ, హరివిల్లు గ్రూప్ నాణ్యత, విశ్వసనీయత, కస్టమర్ సంతృప్తిని ప్రాధాన్యంగా తీసుకొని ముందుకు సాగుతోందని తెలిపారు. త్వరలో మరిన్ని ప్రాజెక్టులు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. మునిసిపల్ చైర్మన్ వల్లభనేని నాని, సీఈవో జాన్సి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సాంస్కృతిక ఉత్సవాలకు దివిసీమ కవులకు ఆహ్వానం

నాగాయలంక : నవ మల్లెతీగ సాహిత్య, సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ సహకారంతో ఈనెల 22, 23తేదీల్లో విజయవాడ తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు జరుగనున్నాయి. కార్యక్రమాలకు దేశవ్యాప్తంగా 493 మంది కవులు పాల్గొని కవిత గానాలు చేయనున్నారు. దివిసీమ నుంచి సింహాద్రి వాణి, సింహాద్రి పద్మ, నడకుదుటి రాధాకృష్ణమూర్తి, జి.సూర్యనారాయణ, అన్నపరెడ్డి వీరకుమారి, డి.ఉమారాణి, మెంగు కృష్ణారావు, ఓలేటి ఉమా సరస్వతి, వక్కలగడ్డ శివరామప్రసాద్‌లకు నిర్వాహకులు ఆహ్వానాలను పంపారు.

కల్తీ మద్యం కేసులో జోగికి జైలు తప్పదు

» వైసీపీ అవినీతిని ఎండగట్టండి

» టీడీపీ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

» పార్టీ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రి రవీంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కల్తీ మద్యం స్కామ్‌లో ఇరుక్కుపోయిన మాజీ మంత్రి జోగి రమేశ్‌కు జైలు శిక్ష తప్పదని ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ఆదివారం రాత్రి ఎన్టీఆర్ విగ్రహం నుంచి భారీ ర్యాలీగా నేతలు మచిలీపట్నం టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయానికి తరలివచ్చారు. బస్టాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి రవీంద్ర, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు రైతు, టీఎన్‌టీయూసీ తదితర 40 కమిటీలతో మంత్రి కొల్లు రవీంద్ర ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వైసీపీ పాలనలో ఇష్టారాజ్యంగా అక్రమ మార్గంలో కల్తీ మద్యం తయారు చేసి అమ్మిన కేసుల్లో మాజీ మంత్రి జోగి రమేశ్‌కు శిక్ష తప్పదన్నారు. మచిలీపట్నం బియ్యం దొంగ పేర్ని నాని, వైసీపీ నాయకులు, కార్యకర్తలను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తరిమి తరిమి కొడతారన్నారు. టీడీపీ శ్రేణులు కష్టపడి పని చేసి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకుని వెళ్లాలన్నారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అన్నారు. బందరు పోర్టు నిర్మాణం పూర్తయితే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గాన్ని రాష్ట్రంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు.

కొనకళ్ల నారాయణ మాట్లాడుతూ, కష్టపడి పనిచేసిన వారందరికీ పదవులు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో సీనియర్ నేత గొర్రెపాటి గోపీచంద్, మోటమర్రి బాబాప్రసాద్, రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ హసీంబేగ్, లంకే నారాయణ ప్రసాద్, బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, కార్పొరేటర్ చిత్రజల్లు నాగరాము, గోపు సత్యనారాయణ, కరుణకుమార్, పంచపర్వాల కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.



విమానాశ్రయంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌కు వీడ్కోలు పలుకుతున్న కలెక్టర్ డీకే బాలాజీ

సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌కు ఘన వీడ్కోలు

గన్నవరం : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్‌కు గన్నవరం విమానాశ్రయంలో అధికారులు ఘనంగా వీడ్కోలు పలికారు. గుంటూరు జిల్లా మంగళగిరిలో కార్యక్రమాన్ని ముగించుకుని పుట్టపర్తి వెళ్లేందుకు ఆదివారం మధ్యాహ్నం సీజేఐ గన్నవరం విమానాశ్రయానికి విచ్చేశారు. అక్కడ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, జిల్లా న్యాయమూర్తి జి.గోపి, కలెక్టర్ డీకే బాలాజీ, ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తదితరులు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు. అనంతరం ప్రత్యేక విమానంలో పుట్టపర్తి వెళ్లారు.

జోగి అనుచరుల ఘరానా మోసం

(5వ పేజీ తరువాయి)

రూపాయలు కాజేశారు. విడతల వారీగా నగదు తీసుకున్న ఈ ఐదుగురు భూమిని రిజిస్ట్రేషన్ చేయకుండా జాప్యం చేస్తూ వచ్చారు. దీంతో వీరి తీరుపై అనుమానం వచ్చిన కల్యాణ్‌కుమార్ కృత్తివెన్ను తహసీల్దార్ కార్యాలయంలో ఇంతేరు గ్రామంలోని సర్వే నెంబరు 94లోని భూములకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నాడు. అవి ప్రభుత్వ భూములని, ప్రైవేటు భూములు కాదని రెవెన్యూ అధికారులు తేల్చిచెప్పారు. దీంతో వైసీపీ నాయకుల చేతిలో మోసపోయానని గ్రహించిన బాధితుడు తాను భూమి కొనుగోలు చేయనని, తాను ఇచ్చిన నగదును తిరిగి ఇచ్చివేయాలని వైసీపీ నాయకుల చుట్టూ తిరుగుతున్నాడు. కొంతకాలం తర్వాత వీరు నగదు ఇచ్చేదిలేదని, ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు.

నగదు చెల్లింపులు ఇలా..

కృత్తివెన్ను మండలం ఇంతేరులో ప్రభుత్వ భూములను ప్రైవేటు భూములుగా చూపి విక్రయం పేరుతో అప్పటి ఎమ్మెల్యే జోగి రమేశ్ ఇచ్చిన అభయంతో ఆయన ప్రైవేటు పీఏ శ్రీనివాసరెడ్డి ఖాతాకు 2012 జూలై 5వ తేదీన రూ.2.20లక్షలను ఒకసారి, రెండోసారి రూ.10లక్షలను నరసాపురంలోని వెంకట సత్యదుర్గా సీఫుడ్స్ ఖాతా నుంచి చెల్లించినట్లు బాధితులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో వివరించారు. 2021 జూలై 6వ తేదీన మైలా మహేష్‌బాబు ఖాతాకు రూ.5లక్షలు, 2021 జూలై 7వ తేదీన అతని ఖాతాకే మరో రూ10లక్షలు, అదేరోజు శ్రీనివాసరెడ్డి ఖాతాకు రూ.8లక్షలు, మైలా రత్నకుమారి ఖాతాకు రూ.2లక్షలు జమచేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. 2022 మే 5వ తేదీన శ్రీనివాసరెడ్డి ఖాతాకు మరో రూ.3లక్షలను వెంకటసత్య దుర్గా సీఫుడ్స్ ఖాతా నుంచి జమ చేసినట్లు ఫిర్యాదులో వివరించారు. భూమి కొనుగోలు నిమిత్తం మొత్తంగా రూ.38 లక్షలను విడతల వారీగా తమ కంపెనీ ఖాతా నుంచి నగదు జమ చేశామని, అందుకు సంబంధించిన పూర్తిస్థాయి వివరాలను పోలీసులకు అందజేశారు. దీంతో పాటు జోగి రమేశ్ కృత్తివెన్ను పర్యటనకు వచ్చిన సమయంలో రత్నకుమారి, శ్రీనివాసరెడ్డి, వెంకటరాజు ఒక ఇంటిలో ఉండి తమకు కబురు చేయగా, అక్కడకు వెళ్లి 2022 మే 21వ తేదీన పెద్దమొత్తంలో నగదు అందజేశామని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టం చేశారు.

కోటేశ్వరరావు అరెస్టు అప్రజాస్వామికం

» బీజేపీ, ఆర్ఎస్ఎస్ చైతన్య వేదిక నిరసన

పెడన, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : హిందూ చైతన్యవేదిక జిల్లా అధ్యక్షుడు నాదెళ్ల కోటేశ్వరరావును అరెస్టు అప్రజాస్వామికమని, ఆయన అరెస్టును ఖండిస్తూ బీజేపీ, ఆర్ఎస్ఎస్ చైతన్య వేదిక నాయకులు ఆదివారం పోలీసుస్టేషన్ ఎదుట ఆందోళన చేపట్టారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా వాట్సాప్ గ్రూపుల్లో పోస్టు పెట్టాడన్న కారణంగా శనివారం రాత్రి 11 గంటల సమయంలో పోలీసులు 15వ వార్డులోని కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి ఆయన్ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. కోటేశ్వరరావును అక్రమంగా అరెస్టు చేశారని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు స్టేషన్ బెయిల్‌పై ఆదివారం ఉదయం 10 గంటల సమయంలో కోటేశ్వరరావును విడుదల చేశారు.

చంద్రబాబు, లోకేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మారుస్తున్నారు: వెనిగండ్ల రాము

అమరావతి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా మారుస్తున్నారని గుడివాడ టీడీపీ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. విశాఖ సీఐఐ సమ్మిట్ రాష్ట్ర చరిత్రను తిరగరాసిందన్నారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు పెట్టుబడులను తీసుకొస్తూ అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నారని, పెట్టుబడులకు ఏపీని గమ్యస్థానంగా నిలపడంలో చంద్రబాబు, లోకేశ్ తమ ప్రావీణ్యం చూపారన్నారు. గతంలో ఉమ్మడి ఏపీలో చంద్రబాబు పంచిన ఫలాలు తనలాంటి వారెందరో అనుభవిస్తున్నారని రాము పేర్కొన్నారు.

పికప్‌కు ప్యాకప్!

(5వ పేజీ తరువాయి)

అవుతుండటంతో వ్యాపారం అమాంతం పెరిగింది. దీంతో కార్గో విభాగాన్ని మరింత బలోపేతం చేసుకోవటం కోసం ఆర్టీసీ అధికారులు విజయవాడ కేంద్రంగా డోర్ పికప్ - డోర్ డెలివరీ విధానానికి శ్రీకారం చుట్టారు.

డోర్ పికప్‌కు రాకపోవడంతో అవస్థలు

ఆర్టీసీ లాజిస్టిక్స్ ఆన్‌లైన్ అప్లికేషన్ ద్వారా బుక్ చేసుకునేవారు డోర్ పికప్ ఆప్షన్ ఎంచుకుంటే.. ఇంటికి వచ్చి పికప్ చేసుకోవటానికి ఎవరూ రావటం లేదు. దీంతో విసిగి వేసారిన వినియోగదారులు బస్‌స్టేషన్‌కు వచ్చి ఇవ్వాల్సి వస్తోంది. ఎందుకు పికప్‌కు రావటం లేదంటే సమాధానం చెప్పే పరిస్థితి కూడా ఉండటం లేదు. కొంతమంది బాధ్యులైన ఆర్టీసీ అధికారుల సమాచారం తెలుసుకుని ఫిర్యాదులు చేస్తున్నారు. అధికారులు స్పందించి కాంట్రాక్టు సంస్థను మందలిస్తే డోర్ పికప్ చేపడుతున్నారు. పికప్‌తో పాటు డోర్ డెలివరీ ఆప్షన్ ఎంచుకున్నా .. డోర్ డెలివరీ కూడా చేయడం లేదు. కొంతమంది బస్‌స్టేషన్‌కు వచ్చి డోర్ డెలివరీ ఆప్షన్ ఇచ్చినా.. ఆ ప్రాంత రిసీవింగ్ పాయింట్‌కు పార్శిల్ చేరుకుంటుందే తప్ప డోర్ డెలివరీ మాత్రం చేయటం లేదు.

అదే సంస్థకు ఎందుకు ఈ బాధ్యతలు?

డోర్ పికప్ - డోర్ డెలివరీ విధానాన్ని ప్రస్తుత లాజిస్టిక్స్ సంస్థకు అప్పగించటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. లాజిస్టిక్స్ విభాగాన్నే సరిగా నిర్వహించలేకపోతున్న సంస్థకు.. పికప్ - డెలివరీ బాధ్యతలు అప్పగించటం పట్ల ఆరోపణలు కూడా వస్తున్నాయి. పికప్, డెలివరీలను స్ప్లిట్ చేసి మరో కాంట్రాక్టు సంస్థకు అప్పగించి ఉంటే ఈ సమస్యలు వచ్చేవి కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ వంటి ఈ కామర్స్ సంస్థల పికప్, డెలివరీలను ఈ కార్ట్ లాజిస్టిక్స్ వంటి మరో సంస్థలతో చేయిస్తుంటాయి. దీంతో ఈ కామర్స్ సంస్థలు ఉత్పత్తిదారుల నుంచి పికప్ చేసుకోవటంతో పాటు.. ఎక్కడికి డెలివరీ చేయాలో అక్కడికి సురక్షితంగా పార్శిల్స్‌ను చేరవేస్తుంటాయి. ఒకవేళ వినియోగదారులకు ఆ ఉత్పత్తులు నచ్చకపోతే రిటర్న్ పెడితే మళ్లీ వారి ఇళ్లకు వెళ్లి వాటిని పికప్ చేసుకుంటారు. విసుగు, విరామం అనేది లేకుండా సర్వీసు అందిస్తారు. ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగంలో డోర్ పికప్ - డోర్ డెలివరీ విభాగంలో ఇది మచ్చుకు కూడా కనిపించటం లేదు. పికప్ - డెలివరీ విధానాన్ని కూడా ఇదేవిధంగా మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఉంది.

ఇక ప్రజా సేవలో ఆశా కిరణ్

(5వ పేజీ తరువాయి)

చూడని గొప్పవ్యక్తి అని కొనియాడిన ఆశ కిరణ్ అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రజా జీవితంలోకి వచ్చినట్టు చెప్పారు. వంగవీటి మోహన రంగా విగ్రహానికి ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ముందు ప్రజాసేవ.. ఆ తర్వాత రాజకీయ ప్రవేశం

ఒక్కసారిగా రాజకీయాల్లోకి రావడంకంటే కూడా.. ప్రజా జీవితంలోకి అడుగు పెట్టి అన్ని వర్గాలకు దగ్గర కావాలన్నది ఆశ కిరణ్ ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ప్రజా జీవితంలోకి తాను అడుగుపెడుతున్నానని పదేపదే ఆమె చెప్పటం వ్యూహాత్మకమని తెలుస్తోంది. ఒకవైపు రాధా - రంగా మిత్ర మండలిని బలోపేతం చేస్తానని.. సొంత సామాజిక వర్గానికి అండగా ఉంటానన్న భరోసాను ఇవ్వటంతో పాటు.. మరోవైపు కులం ముద్ర పడకుండా ఉండటానికి రంగా నాడు ఆచరించిన కుల, మత సమానత్వాలను కూడా గుర్తు చేశారు.

రంగాను చూసినట్టుగానే..

రంగా రూపం ఇప్పటికి ఆనాటి తరానికి చెరగని జ్ఞాపకంగా ఉంది. ఆయన వారసురాలు ఆశ కిరణ్ ఒక్కసారిగా కనిపించేసరికి మళ్లీ రంగా చూసినట్టుగా ఉందని ఆయన అభిమానులు అంటున్నారు.

ఫ్యాషన్ డిజైనర్‌గా కెరీర్ ఆరంభించి..

రంగా కుమార్తె వంగవీటి ఆశ కిరణ్ ఉన్నత విద్యను అభ్యసించారు. తొలుత ఆమె ఫ్యాషన్ డిజైనర్‌గా కెరీర్ ఆరంభించారు. 2006లో బోధన్‌కు చెందిన యోగానంద్‌తో ఆమెకు వివాహం అయింది. భర్త సాఫ్ట్‌వేర్ రంగంలో ఉన్నారు. ఆశ కిరణ్ కూడా సాఫ్ట్‌వేర్ వైపు ఆకర్షితులయ్యారు. ఇద్దరూ కలిసి చాలాకాలం ఆస్ట్రేలియాలో ఉన్నారు. రెండేళ్ల కిందట ఆశ కిరణ్ భర్త పిల్లలతో కలిసి హైదరాబాద్ వచ్చారు. ఆశ కిరణ్ మామగారైన దుద్దెంపూడి సాంబశివరావు 1983లో టీడీపీ తరఫున బోధన్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ప్రస్తుతం ఆయన టీడీపీలో ఉన్నప్పటికీ క్రియాశీలక రాజకీయాలలో మాత్రం లేరు.

దీనార్స్‌లో జీరో

(5వ పేజీ తరువాయి)

కేసులో ప్రస్తుతం రూ.30 కోట్ల వరకు డబ్బులకు ఆనవాళ్లు కనిపించడం లేదు. ఈ డబ్బులను ఏం చేశాడో ఆదిత్య చెప్పడం లేదు. అతని భార్య సుజాత నోరు విప్పుతున్నా అంతా ఆయనకే తెలుసునని చెబుతోంది. మరోవక్క ఏజెంట్‌గా వ్యవహరించిన బాలకృష్ణ కమీషన్ల రూపంలో పొందిన రూ.3కోట్లను ఎక్కడెక్కడ భద్రపరిచాడన్న విషయాన్ని పోలీసులు రాబడుతున్నారు. ఆదిత్య నుంచి భారీగా కమీషన్లు పొందిన మరో ఇద్దరు ఏజెంట్లను పోలీసులు గుర్తించారు. వారిని సోమవారం విచారణకు పిలిపించినట్టు విశ్వసనీయంగా తెలిసింది. విచారణలో భాగంగా పోలీసులకు కొత్త ఆస్తుల చిరునామా లభించింది. ఆదిత్య ప్రజల నుంచి వసూలు చేసిన సొమ్ములతో సొంతం చేసుకున్న ఆస్తుల లెక్కలను బయటకు లాగారు. హైదరాబాద్‌లో రూ.30కోట్ల వరకు ఆస్తులను సమకూర్చినట్టు గుర్తించారు. వాటిలో రూ..15కోట్ల ఆస్తులను జప్తు చేశారు. మిగిలిన రూ.15కోట్ల ఆస్తులను రెండు రోజుల్లో జప్తు చేయాలని భావిస్తున్నారు.



జస్టిస్ హరినాథ్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ఆలయ అధికారులు

దుర్గమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ఇంద్రకీలాద్రి : కనకదుర్గమ్మను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు. అధికారులు, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు అమ్మవారి ఆశీస్సులతోపాటు అమ్మవారి చిత్రపటం, లడ్డూ ప్రసాదం, శేషవస్త్రం అందజేశారు.

జనపాతం..

కార్తీకం వేళ.. ప్రకృతి ఒడిలో పర్యాటకుల సందడి



సందర్శకులతో గొట్టుముక్కల వాటర్‌ఫాల్స్.. జూపూడి, కొండపల్లి ఖిల్లా రోడ్‌లో పర్యాటకుల సందడి







ఆంధ్రజ్యోతి, ఇబ్రహీంపట్నం/కంచికచర్ల: పశ్చిమ ఎన్టీఆర్ జిల్లా జలపాతాల సోయగాలతో పర్యాటక కనువిందు చేస్తోంది. ఆదివారం వస్తే చాలు..! జిల్లా నలుమూలల నుంచేకాక బయట ప్రాంతాల నుంచి కూడా పెద్ద ఎత్తున జనం జలపాతాల వీక్షణకు తరలి వస్తున్నారు. గొట్టుముక్కల జలపాతానికి పర్యాటకులు పెద్ద ఎత్తున పోటెత్తుతున్నారు. ఒక పక్క శీతాకాలం.. ఉదయం 9 గంటలైనా తెర మంచు వీడటం లేదు. కానీ పర్యాటకులు మాత్రం గొట్టుముక్కల వాటర్ ఫాల్స్ సందర్శకులు తెల్లవారు ఝామున మంచులోనే ఇక్కడికి చేరుకుంటున్నారు. రాష్ట్రంలో సుదూర ప్రాంతాల్లో ఉన్న శ్రీశైలం, అరకు, మారేడుమల్లి వెళ్లలేని వారికి గొట్టుముక్కల వాటర్ ఫాల్స్ ఆ లోటును తీరుస్తుందనడంతో అతిశయోక్తి లేదు. దీంతో సందర్శకులు రాష్ట్రం నలుమూలల నుంచి వస్తున్నారు. విజయవాడ నగరానికి అతి సమీపంలో ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామ సమీపంలోని కొండపల్లి రిజర్వు ఫారెస్టులో ఈ గొట్టుముక్కల వాటర్ ఫాల్స్ అబ్బుర పరిచే రీతిలో ఉన్నాయి. దీన్నే పరిటాల వాటర్ ఫాల్స్ అనికూడా పిలుస్తుంటారు. నగరానికి 40 కిలోమీటర్ల దూరంలో ఇవి ఉన్నాయి. అంతేకాక ఈ వాటర్ ఫాల్స్ కింద మద్దులతల్లి ఆలయం ఉంది. ఆదివారం పెద్ద ఎత్తున సమీప గ్రామాల నుంచి భక్తులు వచ్చారు. ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వద్ద ఆపి చెక్ చేసిన తర్వాత వాటిలో మద్యం సీసాలు ఉంటే వెనక్కి పంపుతున్నారు. అలానే నాన్ వేజ్ వంటలు కూడా ఆలయ ప్రాంతంలో నిషేధించారు.

మరో రెండు వాటర్ ఫాల్స్

ఇబ్రహీంపట్నం మండలం జూపూడి వద్ద డాక్టర్ ఎన్టీటీపీఎస్ బూడిద చెరువు కట్ట వద్ద వాటర్ పాల్ ఉంది. అయితే అది సహజ సిద్ధమైనది కాదు. బూడిద చెరువు కట్టకు రక్షణ కోసం నిర్మించిన గోడకు ఒక గాడిలా ఏర్పాటు చేసిన రంధ్రం నుంచి బూడిద నీటితో కలిసి నీరు సుమారు 50 మీటర్ల ఎత్తులోని నుంచి కిందకు జాలువారుతూ వీక్షించేందుకు అందంగా కనిపిస్తుంటాయి. దాన్ని చూసేందుకు, ఆనీటి కింద స్నానం చేసేందుకు యువత ఆసక్తి చూపుతున్నారు.

కార్తీకమాసం కావడంతో నగర ప్రజలు వన భోజనాలకు మూలపాడు నగరవనం బాట పట్టారు. సీతాకోకచిలుకల పార్క్‌లో నేరేడు వనం, వెదురు వనాల్లో కూర్చొని భోజనాలు చేశారు. కొందరు ట్రెక్కింగ్ చేశారు. మరో పక్క కొండపల్లి ఖిల్లాకు పెద్ద ఎత్తున సందర్శకులు వచ్చారు.

బాగా ఎంజాయ్ చేశాం: హాసిని, విజయవాడ

నేను నా ఫ్రెండ్స్ వచ్చాం. నేచర్‌ను ఎంజాయ్ చేశాం. ముఖ్యంగా వాటర్ పాల్స్ ఎంతో ఆనందాన్నిచ్చాయి. మళ్లీ మళ్లీ రావాలనేలా వాటర్ పాల్స్ ఉన్నాయి. వీలైతే మరోమారు మా ఫ్రెండ్స్ అందరం వస్తాం.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260

నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 635

మద్యం, డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ

ఉయ్యూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): మద్యం నియంత్రణ చేసి డ్రగ్స్‌ను అరికట్టాలని కోరుతూ విశ్వమానవ సంక్షేమ సంఘం, కృష్ణ చిల్డ్రన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉయ్యూరు 15వ వార్డులో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మస్తాన్‌రావు మాట్లాడుతూ, మద్యం, డ్రగ్స్ మత్తుకు యువత బానిసలవుతూ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ప్రభుత్వం మద్య నిషేధం చేసి, డ్రగ్స్ అరికట్టాలన్నారు. క్లబ్ కన్వీనర్ బి.కీర్తి, మల్లీశ్వరి, లక్ష్మి పాల్గొన్నారు.


మద్యం, డ్రగ్స్ నిర్మూలన ర్యాలీలో పాల్గొన్న చిన్నారులు


స్వామి వారికి ప్రత్యేక పూజలు చేస్తున్న సీఎండీ పుల్లారెడ్డి దంపతులు

అభయాంజనేయస్వామి సేవలో విద్యుత్ సీఎండీ పుల్లారెడ్డి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక అభయాంజనేయ స్వామి దేవస్థానాన్ని ఆదివారం ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి దంపతులు సందర్శించారు. స్వామి వారిని దర్శనం చేసుకొని పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పుల్లారెడ్డి దంపతులకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అర్చనలు నిర్వహించిన అనంతరం తీర్ధ ప్రసాదాలతో పాటు స్వామి చిత్రపటాన్ని బహూకరించారు. హనుమాన్ జంక్షన్ సబ్ డివిజన్ డీఈఈ బి.శ్రీనివాసరావు, ఏఈ కల్యాణి సిబ్బంది సీఎండీ దంపతులకు సాదర స్వాగతం పలికారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

హనుమాన్‌జంక్షన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్థానిక నూజివీడు రోడ్డులోని శ్రీలక్ష్మీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం కార్తీక బహుళ ద్వాదశిని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని దాతల సహకారంతో వైభవంగా నిర్వహించారు. ఆలయ ఈవో కృష్ణ కిషోర్, ట్రస్టీ కాకాని అరుణ ఆధ్వర్యంలో అర్చకులు చక్రావధానుల సీతారామాచార్యులు కల్యాణాన్ని జరిపారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

వాహన తనిఖీలు

హనుమాన్‌జంక్షన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్సై వి.సురేష్ హెచ్చరించారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. తగిన ఆధారాలు లేని పలువురు వాహన చోదకులకు జరిమాన విధించారు.వాహన చోదకులకు హెల్మెట్, బీమా, లైసెన్సు తప్పని సరిగా ఉండాలని హెచ్చరిస్తూ వాహన చట్టంపై అవగాహన కల్పించారు.


వీరవల్లిలో నిర్వహించిన సహస్ర దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

భక్తిశ్రద్ధలతో కార్తీక సహస్ర దీపోత్సవం

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని వీరవల్లిలోని షిరిడి సాయిబాబా ఆలయంలో ఆదివారం సహస్రదీపోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో మహిళలు ఆలయ ఆవరణలో వివిధ ఆకారాలతో ఏర్పాటు చేసిన దీపాలను శివనామస్మరణ చేస్తూ వెలిగించారు. అర్చకుడు శివ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు రావి ఈశ్వర్, కోడెబోయిన బాబి, తవ్వా ఆదిలక్ష్మి, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆత్మజ్ఞానాన్ని ప్రబోధించేది భగవద్గీత

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సర్వమానవాళిని సమన్వయ పరుస్తూ ఆత్మజ్ఞానాన్ని ప్రబోధించేది భగవద్గీత అని అధ్యక్షుడు అరుణ్‌కుమార్ తెలిపారు. మడిచర్లలో త్రైతసిద్ధాంత ప్రబోధ సేవాసమితి, ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆదివారం త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం నిర్వహించారు. పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆధ్యాత్మిక గ్రంథాలను చదివి ఆత్మజ్ఞానం గురించి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, రామాంజనేయులు, శ్రీకాంత్, విశ్రాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వ
సదుపాయాలు అందాలి

హనుమాన్‌జంక్షన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతులకు అందిస్తున్న ప్రత్యేక సదుపాయాలు అందేలా కృషి చేయాలని స్థానిక ఆదిత్య బధిర విద్యాలయం పాఠశాల నిర్వాహకులను ఏలూరు ఆర్డీవో అచ్యుత్ అంబరీష్ కోరారు. శనివారం రాత్రి స్థానిక ఆదిత్య బధిర విద్యాలయాన్ని ఆర్డీవో సాధారణ తనిఖీల్లో భాగంగా సందర్శించారు. పాఠశాల నిర్వాహణకు అవసరమైన నిధులను ప్రభుత్వం నుంచి మంజూరు చేయించాలని పాఠశాల నిర్వా హకులు ఆకుల వెంకటరమణ, అన్నపూర్ణ ఆర్డీవోను కోరారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి సీఎస్‌ఆర్ నిధుల నుంచి ఆర్థికసాయం అందించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సంస్థ ఏడీ రామ్ కుమార్, భాస్కర్ తదితరులు ఉన్నారు.

గుంత పూడదు.. నడక సాగదు

- రోడ్ల నిర్వహణపై నిర్లక్ష్యం
- గుంతలతో ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని పాలకులు.. అధికారులు
- అవస్థలు పడుతున్న ప్రజలు



వీరవల్లి- అగిరిపల్లి రోడ్డుపై పడిన గుంతలు.. ధ్వంసమైన రంగన్నగూడెం రోడ్డు

(హనుమాన్‌జంక్షన్‌రూరల్ - ఆంధ్రజ్యోతి)
బాపులపాడు మండలంలోని ప్రధాన రహదారులు భారీ గుంతలతో ప్రమాదకరంగా తయారయ్యాయి. నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రధాన రహదారులు భారీ గుంతలతో ప్రయాణికులకు ప్రమాదకరంగా తయార య్యాయి. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించినా అధికారుల్లో మాత్రం చలనం లేదు. ఎమ్మెల్యే ఆదేశించినప్పుడు మాత్రం తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలి వేయడంతో ప్రయోజనం లేకపోగా గుంత పరిమాణం మరింత పెరిగి రహదారులు ప్రమాదాలకు నిలయాలుగా తయారయ్యాయి. గుంతలు పెద్దవై


వేలేరు అడ్డరోడ్డు వద్ద మెయిన్ రోడ్డుపై పాకుడుపట్టిన మురుగు

రహదారుల మధ్య వరకూ చేరడంతో ద్విచక్ర వాహనదారులు సర్కస్ ఫీట్లు చేయాల్సిన పరిస్థితి. ఈ రహదారులపై రంగన్నగూడెం, కొమ్మూరు, మల్లవల్లి తదితర గ్రామాల్లోని పరిశ్రమలకు వెళ్లే భారీ వాహనాలు నిత్యం ప్రయాణిస్తుంటాయి. ద్విచక్ర వాహన దారులు చాలా మంది రాత్రి పూట గుంతలు కనబడక ప్రమాదాల బారిన పడుతున్నారు.

●హనుమాన్‌జంక్షన్ నుంచి వేలేరు అడ్డరోడ్డు వద్ద వచ్చే రహదారి చెత్త చెదారాలతో ఆక్రమణకు గురయింది. ఒక పక్క గ్రీనరీతో అందంగా కనబడే రహదారి మరో పక్క చెత్తచెదారాలతో నిండి సగానికిపైగా ఆక్రమణలకు గురయింది. హనుమాన్ జంక్షన్‌లో ఉపయోగించిన కొబ్బరిబొండాలు, ప్లాస్టిక్ సీసాలకు తోడు భోజనాలకు వాడిన పదార్ధాలు కూడా అక్కడే వేయడంతో కుళ్లిపోయి దుర్వాసన వెదజల్లుతోంది.

ఎమ్మెల్యే ఆదేశాలను పట్టించుకోని అధికారులు

ప్రధాన రహదారులపై పడిన గుంతలను మరమ్మతులు చేసి సక్రమంగా ఉండేలా చూడాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సమీక్షలు నిర్వహించి ఆదేశాలు జారీ చేసినా అధికారులు పట్టించుకోకపోవడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో జాతీయ రహదారిగా ఉండి ఇప్పుడు రాష్ట్ర రహదారిగా మారిన ఈ రహదారిని అధికారులెవరూ పట్టించుకోవడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలేరు అడ్డరోడ్డు వద్ద చెత్త చెదారాలతో రహదారి సగానికిపైగా ఆక్రమణకు గురై రాకపోకలకు ఇబ్బందులె దురవుతున్నా అటు పంచాయితీ అధికారులు గానీ, ఇటు రహదారుల అధికారులు గానీ పట్టించు కోకపోవడం గమనార్హం. రహదారులను పర్యవేక్షిం చాల్సిన అధికారులే నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాల మీదకు తెస్తుంటే సమస్యలెవరికి చెప్పాలో తెలియటం లేదని స్థానికులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారుల నిర్వహణపై దృష్టి పెట్టి తక్షణం అభివృద్ధి పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఆక్యుపంక్చర్ విధానంపై అవగాహన ఉండాలి

ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు

కానూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆక్యుపంక్చర్ విధానంపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజనీర్ రాజారావు అన్నారు. ప్రపంచ ఆక్యుపంక్చర్ దినోత్సవం పురస్కరించుకొని కానూరు అశోక్‌నగర్‌లోని ఇండియన్ హోం కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆక్యుపంక్చర్ రంగంలో దేశవ్యాప్తంగా విశిష్ట కృషి చేసిన 42 మందిని సేవారత్న, వైద్యరత్న అవార్డులతో ఆయన సత్కరించారు. ఈ సందర్భంగా ఎస్పా భారత్ సంస్థ వ్యవస్థాపక జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మాకాల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజారావు మాట్లాడుతూ, మందులు వాడకుండా, సర్జరీలు తగ్గించేందుకు ఆక్యుపంక్చర్ విధానం ఎంతగానో దోహద పడుతుందన్నారు. డాక్టర్ సత్యనారాయణ, ఎస్పా భారత్ జాతీయ అధ్యక్షుడు అలవాల రవి మాట్లాడుతూ, ప్రపంచ ఆక్యుపంక్చర్ డే పురస్కరించుని రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఆక్యుపంక్చర్ విధానంపై అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పా ఉపాధ్యక్షుడు ముంజంపల్లి శివకుమార్, భూతపాటి ఉదయ్‌కుమార్, షేక్ ఆశ్రపున్నిశ, రాధా, కొండవీటి సుమతి తదితరులు పాల్గొన్నారు.


అవగాహన ర్యాలీలో విద్యార్థులు, ఆసుపత్రి సిబ్బంది

మయోపియా కంటి వ్యాధిపై అవగాహన ర్యాలీ

పెనమలూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తాడిగడప ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం మయోపియా కంటి వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి నుంచి వీఆర్ సిద్ధార్థ కళాశాలల వరకు జరిగిన ఈ ర్యాలీలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెనమలూరు సీఐ వెంకటరమణ మాట్లాడుతూ, కంటికి సంబంధించిన పలు రకాల వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలు ఎల్వీప్రసాద్ ఆసుపత్రి వర్గాలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. క్యాంపస్ హెడ్ డాక్టర్ అనసూయా గంగూలీ మాట్లాడుతూ, పిల్లల నేత్ర సంరక్షణ వారోత్సవం సందర్భంగా కంటి వ్యాధుల పట్ల ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించామన్నారు.


పంచాయతీ కార్యాలయం వద్ద మొక్క నాటుతున్న జేసీ ఇలక్కియ

ఆరోగ్యాంధ్ర సాకారానికి సహకరించాలి

ప్రసాదంపాడు, నవంబరు 16(ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యాంధ్ర సాకారానికి ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు సామాజిక పరిశుభ్రతపై దృష్టిసారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ పిలుపునిచ్చారు. ఆదివారం గూడవల్లిలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆమె పాల్గొని పంచా యతీ కార్యాలయం సమీపంలో మొక్కలు నాటారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనతోపాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్య మహాభాగ్యాన్ని పొందొచ్చన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. తడి చెత్త పొడి చెత్తను వేరుచేసి సామాజిక బాధ్యతగా ముందడుగు వేస్తున్న మహిళలకు జాయింట్ కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. గ్రీన్ అంబాసిడర్లను సత్కరించారు. అంగన్వాడీ, వైద్య ఆరోగ్యం, స్వయం సహాయక సంఘాల స్టాళ్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. కార్యక్రమంలో డీపీవో పి.లావణ్య కుమారి, డిఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, పంచాయతీరాజ్, పలు శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నతలక్ష్యాలను సాధించవచ్చని రెడ్డి బాబు తెలిపారు. కానుమోలు గ్రంథాల యంలో ఆదివారం గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి గ్రంథాలయాధికారి రహీంతో కలిసి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంబశివరాయల్ పాల్గొన్నారు. ● వీరవల్లి గ్రంథాలయాధికారి స్వర్ణలతాదేవి విద్యార్థులతో కలిసి అయ్యంకి వెంకట రమణయ్య, ఎస్సార్ రంగనాథన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. వసంతమ్మ, శ్యామలరావు పాల్గొన్నారు.

పద్మశాలీయులు అన్ని రంగాల్లో రాణించాలి

కార్తీక వన సమారాధనలో ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): పద్మశాలి కులస్థులు సమాజంలో అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పిలుపునిచ్చారు. ఆదివారం పోరంకి ప్రభునగర్‌లోని మునిసిపల్ పార్కులో జరిగిన పద్మశాలి సేవాసంఘం కార్తీక వన సమారాధన కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సంఘ అధ్యక్షుడు పంచుమర్తి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ, తనను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌లు ఆదరించడాన్ని బట్టి చూస్తే పద్మశాలి కులస్థులకు టీడీపీ ఎంతటి ప్రాముఖ్యత ఇస్తుందో గమనించాలని తెలిపారు. ఎమ్మెల్యే బోడె ప్రసాద్ మాట్లాడుతూ, పద్మశాలీయులు తన వెంట ఉండబట్టే తనకు ఎన్నికల్లో మంచి మెజార్టీ వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, సంగెపు రంగారావు, మననం శ్రీనివాసరావు, యలగందుల శ్రీనివాసరావు, గుర్రం నాగమణి కానూరి వెంకటరమణ, పంచుమర్తి సత్యనారాయణ, కాట్రు రాంబాబు, మననం శివనాగేశ్వరరావు, గట్టు సాంబశివరావు పాల్గొన్నారు.



వన సమారాధనలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అనురాధ.. కేవీఆర్ కిషోర్‌కు బ్రాహ్మణ పరిషత్ సత్కారం

కూటమితోనే బ్రాహ్మణులకు భవిష్యత్తు

గన్నవరం: మండలంలోని దావాజీగూడెంలో ఎస్వీఆర్ గార్డెన్‌లో ఆదివారం శ్రీగాయత్రి ఆలయ ట్రస్టు, బ్రాహ్మణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో కార్తీక వన సమారాధనను సందడిగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంతోనే బ్రాహ్మణులకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. గన్నవరంలో కమ్యూనిటీ హాలు, కర్మల భవనం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి స్థలం కేటాయింపునకు పెద్దలు చొరవ తీసుకోవాలని బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు కేవీఆర్ కిషోర్ కోరారు. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, ఏఆర్కే. మూర్తి, శ్రీనివాస్, శనగవరపు గోపాలకృష్ణ, నాదిండ్ల మోహన్, గూడూరి వెంకట హనుమంతరావు, శలాక రాము పాల్గొన్నారు.

కౌండిన్య మహర్షికి కార్తీక పూజలు

ఉయ్యూరు: గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివార కార్తీక వనసమారాధన నిర్వహించి కౌండిన్య మహర్షికి పూజలు చేశారు. కౌండిన్య ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వనసమారాధనలో గౌడ సంఘీయులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలుచేసి, పెద్దలను సత్కరించారు. మాజీ చైర్మన్ జంపాన పూర్ణచంద్రరావు, జంపాన కొండలరావు, రాజులపాటి రామ చంద్ర రావు, కౌన్సిలర్లు పూర్ణిమ, నాగేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించారు. కమిటీ సభ్యు లు ఆరేపల్లి వీరవెంకటేశ్వరరావు, చలపాటి రాము, యజ్ఞనారాయణ, ఆరేపల్లి నాగరాజు, వెంక టేశ్వరరావు, నరసింహ, జన్ను సత్యనారాయణ, శివనాగేశ్వరరావు, సంజీవరావు, తదితరులు సేవలందించారు.

అలరించిన బాలికల నృత్యం

ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక వనసమారాధన ఘనంగా నిర్వహించారు. ఏజీ అండ్ ఎస్‌జీఎస్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉసిరిచెట్టు వద్ద పూజలు చేసి సత్యానారాయణ వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆటల పోటీల్లో విజేతలు, నృత్య ప్రదర్శన చేసిన చిన్నారులకు అసోసియేషన్ జిల్లా గవర్నర్ సనక సుబ్బారావు, ఎలక్ట్ గవర్నర్ లోయ ఈశ్వరవెంకటేశ్వరరావు బహుమతులు అందజేశారు. అసోసియేషన అధ్యక్షుడు కోడె సాంబశివరావు, శ్రీనివాస్,రాము, డాక్టర్ తిరుమలరావు, నెల్లిరాంబాబు తదితరులు సేవలందించారు.



ఉయ్యూరు చింతలతోట గౌడ కాలనీలో ఉసిరి చెట్టువద్ద కౌండిన్య మహర్షికి పూజలు చేస్తున్న మహిళలు.. ఉయ్యూరు వాకర్స్ అసోసియేషన్ వనసమారాధనలో బాలికల నృత్యం


తాడిగడపలో రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బోడె ప్రసాద్

నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యం

తాడిగడప, కానూరులో రోడ్ల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

పెనమలూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గ అభివృద్ధే ప్రధాన లక్ష్యమని, టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి రోడ్లు, డ్రెయిన్లతోపాటు ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. ఆదివారం తాడిగడప మునిసిపాలిటీలోని తాడిగడప గ్రామంలో గ్రీన్‌ఫీల్డ్ నుంచి ఎస్టీబీఎల్ కాలనీ వరకు రూ. కోటి 15లక్షల సీఆర్డీయే నిధులతో, కానూరు సూపర్‌విజ్ రోడ్డును రూ. 74లక్షలతో నిర్మించిన రోడ్లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో ఈ రోడ్డును ఊరి చివరివరకు విస్తరించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. మునిసిపాలిటీ పరిధిలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్మించిన నివాసలేఅవుట్లలో అనుమతులు లేకుండా నిర్మించిన ఇళ్లు, బహుళ అంతస్థుల నిర్మాణాలను క్రమబద్ధీకరించడానికి కూటమి ప్రభుత్వం ప్రజలకు మేలు జరిగేలా బీపీఎస్ స్కీమును తెచ్చిందని, ఈపథకాన్ని ఉపయోగించుకొని నిర్ణీత సమయంలో అనుమతులు తీసుకొంటే తద్వారా వచ్చిన ఆదాయాన్ని కూడా ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ఉపయోగిస్తామని తెలిపారు. క్రమబద్ధీకరణ చేసుకోని పక్షంలో వంద శాతం పన్నులతో ఎల్లప్పుడూ పన్నులు కట్టే పరిస్థితి వస్తుందని తెలిపారు. మునిసిపల్ కమిషనర్ షేక్ నజీర్, టీడీపీ కూటమి నేతలు అనుమోలు ప్రభాకరరావు, తాతపూడి గణేష్, యేకుల విజయేంద్ర, తుమ్మల రాంకుమార్, మన్నె రాజబాబు, క్యాటరింగ్ శేఖర్, నర్రా చంటి, సంగెపు రంగారావు పాల్గొన్నారు.

గ్రంథాలయ ఉద్యమంలో అయ్యంకి పాత్ర ఎనలేనిది

గన్నవరం, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయ ఉద్యమంలో అయ్యంకి వెంకటరమణయ్య పాత్ర ఎనలేనిదని భీమవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు అన్నారు. స్థానిక గ్రేడ్-1 గ్రంథాలయంలో ఆదివారం వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమంలో పని చేసిన మహనీయుల త్యాగాలపై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమానికి ఎంతో చరిత్ర ఉందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన భూమిక పోషించాయన్నారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259777

స్థలం అమ్మకం
» విజయవాడ, ఏలూరు రోడ్డును ఆనుకొని SRR కాలేజ ప్రక్కన 480 చ.గ. స్థలం, పడమర ఫేస్ అమ్మకమునకు కలదు. సంప్ర సెల్ : 93999 96959, 93934 75164
AJB-259810

HOUSE FOR SALE
» ప్రసాదంపాడు నందు 55 చ.గ. స్థలములో గ్రౌండ్ ఫస్ట్ సెకండ్ ఫ్లోర్స్ గల 3 అంస్థుల బిల్డింగు అమ్మకము. గ్రౌండ్ ఫ్లోర్‌లో 3 షాపులు అద్దె PER MONTH 27,000/-, రేటు 55 లక్షలు. ✆ 76720 94576
AJB- 132

LEASE (OR) RENT
➾ 2.75 Acres Comm Land Suitable for School or College or Warehouse, Off NH 205, 15 Mits from Tirupati. Cont : 9445253860
AJG-267409

TO-LET COMMERCIAL
» విజయవాడ BRTS రోడ్ ఉత్తర ఫేసింగ్ 1st & 2nd ఫ్లోర్, 3620 sft. ఆఫీసులకు, బ్యాంక్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : సెల్ : 93999 96959, 93934 75164
AJB-259811

WANTED
» Kotak నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rretired. VRS teachers మరియు గృహిణులు కావలెను. అర్హత: SSC To PG. సంప్రదించండి: సెల్: 99660 13779
AJB-235792
★ ప్రముఖ బ్యాంకింగ్ / ఫైనాన్స్ సంస్థ నందు విజయవాడలో పనిచేయుటకు హౌస్ కీపింగ్ బాయ్స్ సిబ్బంది కావలెను. జీతం: 15-17వేలు వరకు, పని గంటలు : 8 గం. సంప్ర: 7396437166
AJH-776

DISTANCE EDUCATION
» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్సిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-235793

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 290/- కలర్ 30% EXTRA
1 టౌన్ : 99854 09286, పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733,
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.
లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతి ని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
ANDHRA JYOTHI CLASSIFIEDS క్లాసిఫైడ్స్
పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609
పటమట : 99854 11868, ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, వన్‌టౌన్, భవానిపురం : 99854 09286, పెనమలూరు : 99854 09240, మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733 గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 635	

వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గుడ్లవల్లేరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : డోకిపర్రు భూసమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా విశ్వక్సేనారాధన, పుణ్యాహావచనం, స్నపన తిరుమంజనం, 108 కలశాలతో స్వామికి అభిషేకం, విజయ శాంతి హోమం, నిర్వహించారు. కాగా సోమవారం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా శ్రీనివాస కళ్యాణం నిర్వహించనున్నామని కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయభాస్కరమ్మ, పి.నాగిరెడ్డి, ప్రసన్న దంపతులు తెలిపారు. భక్తులు శ్రీనివాస కళ్యాణ వేడుకల్లో పాల్గొనాలని వారు సూచించారు.



ఆలయ ప్రదక్షిణ చేస్తున్న వేదపండితులు



వెనిగండ్లకు ఆహ్వానపత్రికను అందజేస్తున్న కూటమి నేతలు

భక్తిశ్రద్ధలతో దీక్షలు పూర్తి చేసుకోవాలి

గుడివాడ, నవంబరు16(ఆంధ్రజ్యోతి) : సర్వమాలధారులు భక్తిశ్రద్ధలతో దీక్షలను పూర్తి చేసుకోవాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆకాంక్షించారు. ఆదివారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఆయన స్వగృహంలో శ్రీస్వామి అయ్యప్ప దేవస్థానంలో ప్రారంభం కానున్న మండల, మకర జ్యోతి ఉత్సవాల ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల విజయవంతానికి ప్రభుత్వపరంగానే కాకుండా వ్యక్తిగతంగా తాను సహకరిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కొండలమ్మ అమ్మవారి దేవస్థాన క కమిటీ చైర్మన్ ఈడే మోహన్, విఘ్నేశ్వరస్వామి దేవస్థాన కమిటీ చైర్మన్ సాయన రాజేష్, అన్నదాన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కుంగిన రహదారి.. తప్పని తిప్పలు

- బీటలు వారిన రోడ్డు మార్జిన్లు
- వాహనదారులకు తప్పని తిప్పలు
- పట్టించుకోని అధికారులు

(పమిడిముక్కల - ఆంధ్రజ్యోతి): మద్రివాడ- యలమర్రు ఆర్‌అండ్‌బీ రోడ్డు మార్జిన్లు బీటలువారి కుంగి కాల్వలోకి ఎప్పుడు జారిపోతుంతో తెలియని పరిస్థితుల్లో వాహనాలు నడిపేవారు బిక్కు బిక్కుమంటూ ప్రయాణిస్తున్నారు. రైవస్‌కాల్వ పక్కన ఉన్న మద్రివాడ - యలమర్రు రోడ్డు కొంతమేర కుంగి పగుళ్లిచ్చి కాల్వలోకి జారిపోయేలా తయారైంది. విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారినుండి గోపువాని పాలెం, మద్రివాడ మీదుగా యలమర్రు, చినపారుపూడి, పెదపారుపూడి మండల పరిధ గ్రామాలతో పాటు గుడివాడ వెళ్లేందుకు ఆయా ప్రాంతాలకు చెందిన వారు అనునిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అదేవిదంగా విజయవాడ నుండి యలమర్రు, చినపారుపూడి గ్రామాలకు ఆర్టీసీ బస్సు ఇదే రోడ్డుమీదుగా వెళుతుంటుంది. వ్యవసాయ పనులు ప్రా రంభమై వరికోతలు సాగు తున్న నేపధ్యంలో పొలాల్లో ధాన్యం ట్రాక్టర్లు, లారీల ద్వారా రవాణా చేస్తుంటారు. ఈనేపధ్యం లో కాల్వ పక్కన రోడ్డు పగుళ్లు ఏర్పడి కుంగి కాల్వలోకి జారిపోయే స్థితిలో ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరుగ ముందే రోడ్డు బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

మరమ్మతులు చేపడతాం

కాల్వపక్కన ఉండటంతో రోడ్డు మార్జిన్లు కొంతమేర కుంగి పగుళ్లు ఏర్పడింది. ప్రస్తుతం కాల్వలో నీరు ఉన్న పరిస్థితుల్లో రోడ్డుకు దన్నుగా చేయడం వీలు కాదు. త్వరలో మరమ్మతులు చేయిస్తాం.

బలరామ్, ఆర్‌అండ్‌బీ డీఈ



బీటలు వారిన మద్రివాడ- యలమర్రు ఆర్‌అండ్‌బీ రోడ్డు



పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా

మౌలిక వసతుల కల్పనే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా

పామర్రు, నవంబరు16 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా అన్నారు. స్థానిక చల్లపల్లి రోడ్డులో గల అంజినాపురం కాలనీలో మంజూరైన 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.6.50లతో నూతనంగా ఏర్పాటుచేస్తున్న నూతన రక్షితనీటి పైప్‌లైన్ నిర్మాణ పనులను ఆదివారం సంబంధితశాఖ అధికారులు, కూటమిశ్రేణులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల మాట్లాడుతూ ఎంతోకాలం నుంచి కాలనీవాసులు ఎదురుచూస్తున్న తాగునీటి సరాఫరాకు అవసరమైన పైప్‌లైన్ నిర్మాణం తన హాయాంలో నేరవేర్చడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల సమస్యలను తనదృష్టికి తీసుకురావాలని కోరారు.



1981-84 పదోతరగతి పూర్వ విద్యార్థులు

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

గుడివాడ : స్థానిక ఏఎన్ఆర్ కళాశాలలో 1981-84 విద్యా సంవత్సరంలో బీకాం విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక ఆదివారం ఘనంగా నిర్వహించారు. 41 సంవత్సరాల అనంతరం కలుసుకున్న వీరు, వారి వారి అనుభవాలను పరస్పరం పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎస్‌వీ. నారాయణ, పి.ఆదినారాయణ, చంద్రశేఖర్, జి.శ్రీనివాసరావు, కె.మల్లికార్జునరావు, సి.హెచ్ రాధాకృష్ణ, జయరాజు, బి.వెంకటరాజు, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్‌తో క్రీడా నైపుణ్యాలు మెరుగు

● మేకా సత్తిబాబు

గుడ్లవల్లేరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : యువతలో క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ దోహదపడతాయని అడిషినల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ మేకా సత్తిబాబు అన్నారు. ఆదివారం సాయంత్రం కూరాడ లాకుదిగువ ప్రాంతంలో పెద్దిరెడ్డి శ్రీనివాస్ చే క్రికెట్ ప్రాక్టీస్ నెట్స్ ను ఏర్పాటు చేశారు. ప్రాక్టీస్ నెట్స్ ప్రాంగణాన్ని డీజీ ఎం.సత్తిబాబు ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతంలో కేవలం వ్యాపార దృక్పథమే కాకుండా గ్రామీణ యువతలో క్రీడల వైపు వారి ఏకాగ్రతను మళ్లించే ప్రయత్నం చేయడాన్ని ఆయన అభినందించారు. యువతలో క్రికెట్ పట్ల ఆసక్తి, ఆడాలనే కోరికలు ఉన్నా సరైన శిక్షణా ప్రాంగణాలు గ్రామాల్లో అందుబాటులో లేక ఆశావహులు రాణించలేక పోతున్నారనీ, అటువంటి వారికి ఈ ప్రాక్టీస్ నెట్స్ ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అనంతరం ప్రాక్టీస్ నెట్స్‌ను ప్రారంభించి క్రికెట్ బ్యాటింగ్ చేసి యువతలో ఉత్తేజాన్ని నింపారు. నిర్వాహకులు శ్రీనివాస్ సత్తిబాబు ను సన్మానించి జ్ఞాపికను బహూకరించారు. కార్యక్రమంలో పెద్దిరెడ్డి శ్రీనివాస్ వారి కుటుంబ సభ్యులు, గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు మేరుగు పెరుమాళ్ళరావు, అంబేద్కరిస్టు మత్తే నాగరాజు, షాలేమ్ రాజు, కూరాడ మాజీ సర్పంచ్ మురాల నరసింహారావు, సుబ్బారావు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న అడిషనల్ డీజీ సత్తిబాబు

రూ.16 లక్షల ఇంటి పన్నుల బకాయిలు

● పంచాయతీ కార్యదర్శి రావి శ్రీనివాసరావు

తోట్లవల్లూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : తోట్లవల్లూరు పంచాయతీలో నాలుగేళ్ల నుంచి సుమారు రూ.16 లక్షల వరకు ఇంటి పన్ను బకాయిలు ఉన్నాయని పంచాయతీ కార్యదర్శి రావి శ్రీనివాసరావు తెలిపారు. మేజర్ గ్రామ పంచాయతీగా ఉన్న తోట్లవల్లూరుకు బిల్ కలెక్టర్ లేకపోవటం లోపంగా మారిందన్నారు. జూనియర్ అసిస్టెంట్, కాంట్రాక్టు సిబ్బంది పన్నుల వసూళ్లు చేయటం, పలు అక్రమాలు జరగటం తెలిసిందే. తోట్లవల్లూరు మండల పరిషత్ కార్యాలయం నుంచి భారీగా హౌస్ పన్నులు పేరుకుపోయాయన్నారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి ఎరియర్స్, కరెంట్ బకాయిలు కలిపి రూ. 6,40,738, మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌కు సంబంధించి రూ. 1,23,794 మొత్తంగా రూ. 7,64,532 పన్నులు పంచాయతీకి బకాయి ఉన్నారని కార్యదర్శి వెల్లడించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి 2021 నుంచి బాకాయి(ఎరియర్స్) రూ. 62,328, ప్రస్తుత(కరెంట్) రూ. 22,888 కలిపి మొత్తం రూ 85,216 పన్నుల బకాయి ఉంది. పోలీస్ స్టేస్ నుంచి రూ 1,28,842 బకాయి ఉందన్నారు. ప్రసిద్ధి చెందిన తోట్లవల్లూరు వేణుగోపాలస్వామి దేవస్థానం నుంచి రూ. 62,063 పన్నులు రావాల్సి ఉందన్నారు. ఇలా రూ. 16 లక్షల బకాయిల్లో కేవలం ప్రభుత్వ కార్యాలయాల బకాయిలు రూ 10 లక్షల వరకు ఉన్నాయని కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.



తోట్లవల్లూరు గ్రామ పంచాయతీ కార్యాలయం

జుజ్జవరం రహదారికి మరమ్మతులు

పామర్రు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : గత రెండు దశాబ్దాలనుంచి అభివృద్ధికి నోచుకోని మండల పరిధిలోని జుజ్జవరం నుంచి ఓఎన్‌జీసీ వంతెన సమీపంలోని రోడ్డుకు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా ప్రత్యేక చొరవతో మోక్షం లభించింది. ఎమ్మెల్యే చొరవతో ఈరోడ్డు నిర్మాణానికి స్థానిక మండల పరిషత్ నిధులు రూ.20లక్షలు కేటాయించారు. దీంతో ఎన్‌హెచ్ 65 నుంచి గ్రామంలోని ఓఎన్‌జీఎస్ వంతెన వరకు రోడ్డునిర్మాణ పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయి. సంబంధిత రోడ్డు నిర్మాణ పనులను పీఆర్‌ఏఈ పి.రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ నిధులు రూ.20లక్షలతో 260 మీటర్ల పొడవుతో నూతనంగా ఈరహదారి నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఎన్నోఏళ్లుగా ఆ కాలనీవాసులను వేధించిన రహదారి కూటమి ప్రభుత్వ హాయంలో ఎమ్మెల్యే వర్ల కూమార్‌రాజా చొరవతో మోక్షం కలగడం పట్ల ఆప్రాంతప్రజలురైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కొనసాగుతున్న రహదారి నిర్మాణపు పనులు

తాత్కాలికంగా దారి ఏర్పాటు చేయిస్తాం

● చిలకా ఆంజనేయులు

పెదపారుపూడి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): కూలిన పాములపాడు వంతెనను అధికారులతో మాట్లాడి తాత్కాలికంగా దారి ఏర్పాటు చేయిస్తామని పామర్రు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ చిలకా ఆంజనేయులు తెలిపారు. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ఆదేశాల మేరకు నాయకులు, అధికారులు కూలిపోయిన వంతెనను ఆదివారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో రోడ్ల వంతెనలు పట్టించుకోకపోవటమే వంతెనకు ఈ దుస్థితి ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, మాజీ సర్పంచ్ నాగదేసి సునీత, తహసీల్దార్ శ్రీనునాయక్, ఎంపీడీవో విమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో వంగా శ్రీనివాసరావు, గ్రామస్థులు నాగదేశి జై రాజు, కళ్యాణ్, వనీత శ్రీనివాసరావు, రాజుబోయిన వాసు, అద్దంకి శ్రీమన్నారాయణ, అశోక్ కుమార్, సుబ్రహ్మణ్యం, సత్యనారాయణ పాల్గొన్నారు.



కూలిన వంతెన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న నేతలు

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ రాణించాలి

పామర్రు, నవంబరు16(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చదువుతోపాటు సమాజానికి సేవలందించే ఇతర రంగాల పట్ల ఆసక్తి పెంపొదింప చేసుకోవాలని గ్రంథాలయాధికారి ఝాన్సీరాణి పేర్కొన్నారు. పామర్రు గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన, వివిధ రకాల పోటీలను ప్రారంభించారు. జమీగొల్వేపల్లి గ్రంథాలయంలో గ్రంథాలయ పీతామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడివాడ : స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణిశాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న 58వ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా 3వ రోజు ఆదివారం విద్యార్థులకు చెస్, క్యారమ్స్ పోటీలను నిర్వహించారు.నగేష్ పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం గుడ్లవల్లేరు శాఖాగ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు.టి.వాణి పాల్గొన్నారు.

కూచిపూడి :మొవ్వ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.గ్రంథాలయ అధికారిణి కృష్ణకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

పెదపారుపూడి :పెదపారుపూడి శాఖా గ్రంథాలయంలో మూడో రోజు సందర్భంగా గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభూషణం, ఎస్.ఆర్.రంగనాథ్‌కి నివాళులర్పించారు. విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దంతనాల భాస్కరరావు హాజరై గ్రంథాలయ ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



చెస్ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

వెండి కిరీటం, సూర్య బింబాల వితరణ

గుడ్లవల్లేరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వేమవరం కొండాలమ్మ అమ్మవారిని ఆదివారం 5000 మంది భక్తులు దర్శించుకొన్నారని ఈవో కొండలరావు తెలిపారు. అమ్మవారి ఉత్సవ మూర్తులకు రూ. 34600ల విలువ చేసే 264 గ్రాముల వెండి కిరీటం, సూర్యబింబాలను గుడివాడకు చెందిన ఎస్.ఎల్.వి నరసింహారావు కానుకగా సమర్పించారని కొండలరావు తెలిపారు.

శివలింగానికి లక్షపత్రి పూజ

తోట్లవల్లూరు: కార్తీక మాసం సందర్భంగా తోట్లవల్లూరులోని భ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి దేవస్థానంలో ఆదివారం శివలింగానికి లక్ష పత్రి పూజ, లక్ష కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన చేశారు. ప్రజా ఏమం కోసం అర్చకులు నాగశర్మ, బాలాజీ శర్మ, శ్రీనివాస శర్మ ఈ పూజలు నిర్వహించారు.

ద్విచక్రవాహనం చోరీ

గుడివాడ, నవంబరు16(ఆంధ్రజ్యోతి) : స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తండ్రిని చూసేందుకు వచ్చిన షేక్ మాబ్‌జాన్ తన ఏపీ 07 డీవీ 1870 బైక్‌ను ఆసుపత్రిలో పార్కు చేసి లోపలికి వెళ్లి, తిరిగి వచ్చి చూడగా బైక్ దొంగతనానికి గురైంది. ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ రామయ్య తెలిపారు.

కుర్చీల వితరణ

పెదపారుపూడి : మహేశ్వరపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రానికి బోధ సత్వ ఫౌండేషన్ ద్వారా కుర్చీలు, చాపలు, నోట్ బుక్స్, పలకలు, పెన్సిళ్లు, బలపాలు, ఆ గ్రామ సర్పంచ్ జోనుపూడి రాజు చేతులమీదుగా అందజేశారు. బోధ సత్వ ఫౌండేషన్ ద్వారా అధినేత వెంకట్, ప్రధాన కార్యదర్శి అశోక్, గంగాధర్ పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళాలు

పమిడిముక్కల: తాడంకి గౌడ కాలనీలో సీతారామచంద్రస్వామి ఆలయనిర్మాణానికి హిందువులతో పాటు మేము సైతం అంటూ ముస్లింలు భూరి విరాళాలు ఇచ్చి మతసామరస్యం చాటా రు. కాలనీలో రామాలయం జీర్ణోద్దారణకు చేరుకోగా పలువురు గ్రామస్తులు, పరిసర గ్రామల వారి ఆర్థిక సహాయంతో కమిటీ నూతనంగా ఆలయ నిర్మాణం చేపట్టింది. ఆలయ కమిటీ సభ్యులు రఘుబాబు, గంగాధర్, సుబ్బారావు, నాగేశ్వరరావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరాలు

కూచిపూడి: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ మొవ్వ మండల శాఖ ఆధ్వర్యంలో స్థానిక వర్తక సంఘ కల్యాణ మండపంలో శంకర్ నేత్ర చికిత్సాలయం వారిచే ఆదివారం నిర్వహించిన కంటి సమస్యలతో బాధపడుతున్న 120 మంది రోగులను పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు డాక్టర్ బి.అజిత్, డాక్టర్ ఎం.గీతికమౌని, రోటరీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నాగేశ్వరరావు, కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ : స్థానిక కోతిబొమ్మసెంటర్‌లోని డాక్టర్ ప్రభావతి గార్డెన్స్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ గుడివాడ ఆధ్వర్యంలో డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాల సహకారంతో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో గుండె,నరాలు సంబంధించి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కోశాధికారి మారుతికుమార్, సభ్యులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదలకు సాయం చేయడం సామాజిక బాధ్యత

● ఎమ్మెల్యేలు వెనిగండ్ల , కామినేని



వనసమారాధనలో పాల్గొన్న ఎమ్మెల్యేలు వెనిగండ్ల, కామినేనిలు

గుడివాడ, నవంబరు16(ఆంధ్రజ్యోతి) : సమాజంలో తోటివారిని గౌరవిస్తూ, పేదలకు సహాయం చేయడం సామాజిక బాధ్యత అని ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, కామినేని శ్రీనివాస్‌లు అన్నారు. ఆదివారం స్థానిక మార్కెట్ యార్డులో కమ్మ మహాజనసంఘం ఆధ్వర్యంలో కమ్మ కార్తీక వనసమారాధన నిర్వహించారు. తొలుత తులసిచెట్టుకు, కార్తీక దామోదరులకు ఎమ్మెల్యే వెనిగండ్ల పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీమంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, ఎన్టీ ఆర్ స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ కళాశాల కార్యదర్శి వేములపల్లి కోదండరామయ్య, డాక్టర్ కేకేఆర్స్ గౌతమ్ విద్యాసంస్థల చైర్మన్ అవినాష్, కమ్మమహాజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ మన్నెం భవాని శంకర్, ఉపాధ్యక్షుడు సాంబశివరావు, పాల్గొన్నారు.

గుడివాడ : ఆత్మీయత, ఐక్యతలకు వనసమారాధనలు చిహ్నాలుగా నిలుస్తాయని జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. ఆదివారం స్థానిక ధనియాలపేట రైల్వే గేటు వద్ద గల శ్రీవాసమాంబ రైసు మిల్లు ప్రాంగణంలో గుడివాడ కాపు సవమీయుల ఆధ్వర్యంలో 9వ కాపు కార్తీక వనసమారాధన మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు, కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి, మ్యాజిక్ షో హైలెట్‌గా నిలిచింది, అనంతరం సంఘ పెద్దలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుంకర గాంధీ , మండలి హనుమంతరావు, పాలేటి చంటి, పంచకర్ల వెంకట్, చెన్నకేశవరావు, పొన్నూరు రామకృష్ణ, తోట శివాజీ, సాయన రాజేష్, వెంపల అప్పారావు పాల్గొన్నారు.


గుడివాడ: స్థానిక రాజేంద్రనగర్‌లోని జీవీ పూర్ణచంద్రరావు కమ్యూనిటీ హాల్లో ఆదివారం గుడివాడ క్షత్రియ సేవాసమితి ఆధ్వర్యంలో కార్తీకవన సమారాధన నిర్వహించారు. తొలుత ముదునూరి సూర్యనారాయణరాజు దంపతుల ఉసిరి చెట్టు వద్ద పూజాధికాలు నిర్వహించారు.సేవాసమితి సభ్యులు కనుమూరి భాస్కరరాజు, రవిరాజు, విజయ్‌కుమార్‌రాజు, శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

గుడివాడ : సమాజ హితం, కుటుంబ అభ్యున్నతికి తల్లిదండ్రులు విద్యకు ప్రాధాన్యతనివ్వాలని మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు కోరారు. ఆదివారం స్థానిక వీకెఆర్ అండ్ వీఎన్‌బీ ఆడిటోరియంలో గుడివాడ నియోజకవర్గ యాదవ సంఘం అధ్యక్షులు డొక్కు రాంబాబు ఆధ్వర్యంలో యాదవ కార్తీకవనసమారాధన నిర్వహించారు. తొలుత ఉసిరి చెట్టు వద్ద పూజాధికాలు నిర్వహించారు. యాదవ సేవాసంఘం రాష్ట్ర సభ్యులు బొడ్డు రమేష్, తదితరులు పాల్గొన్నారు.


గుడ్లవల్లేరు: విన్నకోట గ్రామంలో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. గ్రామంలోని మహిళలు ఈ సమారాధనను ఏర్పాటు చేశారు. కాల్వగట్టు సమీపంలోని రాతి,ఉసిరి వృక్షాల క్రింద దీపార్చనలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప, భవాని మాలధారులకు సద్ది సమర్పించారు. పేర్ని జగన్, పేర్ని యేసుకుమార్, పేర్ని మురళి, శ్రీను, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



కాపు వనసమారాధనలో సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న చిన్నారులు



క్షత్రియసేవాసమితి వనసమారాధనలో నిర్వహిస్తున్న పూజ కార్యక్రమాలు



యాదవ వనసమారాధనలో పాల్గొన్న మాజీ మంత్రి కారుమూరి

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
© 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
© సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, బీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE



బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259777

PLOT FOR SALE

విజయవాడ గొల్లపూడి, కంచికచర్ల, పరిటాల ఇబ్రహీంపట్నం, గన్నవరం పరిసర ప్రాంతాల్లో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించండి : 93947 17262
AJB-259763

స్థలం అమ్మకం

విజయవాడ, ఏలూరు రోడ్డును ఆనుకొని SRR కాలేజి ప్రక్కన 480 చ.గ స్థలం, పడమర ఫేస్ అమ్మకమునకు కలదు. సంప్ర సెల్ : 93999 96959, 93934 75164
AJB-259810

TO-LET COMMERCIAL

విజయవాడ BRTS రోడ్ ఉత్తర ఫేసింగ్ 1st & 2nd ఫ్లోర్, 3620 sft. ఆఫీసులకు, బ్యాంక్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : సెల్ : 93999 96959, 93934 75164
AJB-259811

DISTANCE EDUCATION

శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. © 99493 08940
AJB-235793

CHANGE OF SURNAME

I, YARLAGADDA ARUNA KATYAYANI (Old Surname), W/o.Yarlagadda Bala Subrahmanyam, R/o.D.No.14-352A, Edepalli, Machilipatnam-521001, Krishna District, A. P, India. I have Changed My SURNAME As CHITTURI ARUNA KATYAYANI (New Surname). Here After My Surname Is Known As CHITTURI ARUNA KATYAYANI For All Purposes.
AJB-1579

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464 తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.

లీగల్ ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతి ని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్థంతి, జయంతి
క్లాసిఫైడ్స్

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం
సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	130, 139, 150
చికెన్ విత్ స్కిన్	250
చికెన్ స్కిన్‌లెస్	260



నెక్ కోడిగుడ్డు ధర (100)
విజయవాడ జోన్ రైతు ధర రూ. 635



యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ డీకే బాలాజీ

ఆరోగ్య పరిరక్షణకు యోగా ఒక్కటే మార్గం : కలెక్టర్

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య పరిరక్షణకు యోగా ఒక్కటే మార్గమని కలెక్టర్ డి.కె. బాలాజీ అన్నారు. ఉదయపు నడక మిత్ర మండలి సమావేశపు హాలులో ఆదివారం నిర్వహించిన యోగా శిక్షణా తరగతుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. వయసుతో నిమిత్తం లేకుండా అందరూ యోగ శిక్షణ పొందాలన్నారు. విద్యార్థులు, ఉద్యోగులకు ప్రభుత్వం నిర్వహించే యోగా పోటీల్లో పాల్గొని ప్రతిభను ప్రదర్శించాలన్నారు. యోగా గురువులు ఘంటసాల గురునాథబాబు, మద్దాల చింతయ్య పాల్గొన్నారు.



పెడనలో రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కుమార్తె ఆశాకిరణ్

పెడనలో రంగా కుమార్తె ఆశాకిరణ్

పెడన, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా కుమార్తె ఆశాకిరణ్ ఆదివారం ఉదయం పెడన విచ్చేశారు. ఆమె వస్తున్నట్టు శనివారం రాత్రి సమాచారం అందింది. దీంతో రంగా అభిమానులు ఆశాకిరణ్‌కు ఘనస్వాగతం పలికారు. ఆశాకిరణ్ కాపులవీధిలోని రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రంగా అభిమానులతో జరిగిన అంతరంగిక సంభాషణల్లో తాను రాజకీయ ప్రవేశం చేయనున్నట్టు సంకేతం ఇచ్చారు. రంగా అభిమానులు, రాధా-రంగా మిత్ర మండలి సభ్యులు, శ్రేయోభిలాషులతో చర్చించాక సలహాలు, సూచనల మేరకు ఏ పార్టీలో చేరాలన్న విషయంపైన నిర్ణయం తీసుకుంటామన్నారు. రంగా అభిమానులు కూనపరెడ్డి రంగయ్య నాయుడు, తోట హరిబాబు, చిలంకుర్తి సాంబశివరావు, తోట మహశ్రీకుమార్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.



భగవద్గీత పోటీల్లో విజేతలతో వేణుగోపాల స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు శ్రీరామచంద్రమూర్తి, రమేష్

భగవద్గీత పోటీలకు స్పందన

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్డు కృష్ణవేణి ఐటీఐలో భగవద్గీత కంఠస్థ పోటీల్లో 250 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మచిలీపట్నం, పెదముత్తేవి, కొడాలి, కూచిపూడి, అవనిగడ్డ, ఉయ్యూరు, గుడివాడ తదితర ప్రాంతాల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. విశ్వహిందూ పరిషత్ మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు డాక్టర్ బూరగడ్డ శ్రీనాథ్, జిల్లా కార్యదర్శి వర్రె రాజశేఖర్, కోశాధికారి కె. శ్రీకాంత్, జొన్నలగడ్డ మాధవి, లింగం శంకరరావు, మహంకాళి శ్రీరామశర్మ, పులవర్తి శ్రీనివాసరావు, తులసి వసుంధర, తురగా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఐటీఐ కళాశాల కరస్పాండెంట్ కె.రమేష్, వేణుగోపాల స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి విజేతలకు కాజ రాజేశ్వరి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు ఇచ్చిన షీల్డులను అందజేశారు.



అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడుతున్న మోకసా సత్తిబాబు

అంబేడ్కర్ ఆశయాలను యువత నెరవేర్చాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : బడుగు బలహీన వర్గాల యువత అంబేడ్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత విద్యను అభ్యసించాలని అసిస్టెంట్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మోకా సత్తిబాబు అన్నారు. మంగినపూడిలో అంబేడ్కర్ విగ్రహాన్ని మోకా సత్తిబాబు ఆవిష్కరించారు. సత్తిబాబు మాట్లాడుతూ, తాను జిల్లాలో పనిచేసిన సమయంలో స్థానిక ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకున్నానన్నారు. బడుగు బలహీన వర్గాల యువత చదువులో రాణించడం హర్షించదగిన పరిణామమన్నారు. అంబేడ్కరిస్టు మత్తే నాగరాజు అధ్యక్షతనజరిగిన కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు ఆర్.రాజేష్ అంబేడ్కర్‌పై పాటలు పాడి అలరించారు. ఫాదర్ రవిశాస్త్రి, ఫాదర్ అగస్టీన్, జల్లుల రవి తదితరులు పాల్గొన్నారు.

పేద బ్రాహ్మణులను ఆదుకోవాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పేద బ్రాహ్మణులను ఆదుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆనంద సూర్య సూచించారని కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పి.వి. ఫణికుమార్ తెలిపారు. బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆనం దసూర్యను విజయవాడలో ఆదివారం మర్యాదపూర్వకంగా కలసినట్టు పి.వి.ఫణికుమార్ తెలిపారు. వైసీపీ కాలంలో బ్రాహ్మణ కార్పొరేషన్ నిర్వీర్యమైందని, తిరిగి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పాలకవర్గం కృషి చేయాలని ఆనందసూర్య సూచించారన్నారు.



బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ ఆనందసూర్యను మర్యాదపూర్వకంగా కలిసిన పి.వి.ఫణికుమార్

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

గూడూరు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కప్పలదొడ్డి కైలాసమందిర ప్రాంగణంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పెడన అధ్యక్షుడు పేరిశెట్టి నాగరవి ఆధ్వర్యంలో ప్రముఖ రియల్టర్ అడపాల శివన్నారాయణ ఆర్థిక సౌజన్యంతో రూ. 40వేల విలువైన దుప్పట్లు వంద మంది వృద్ధులు, దివ్యాంగులకు పంపిణీ చేశారు. పేరిశెట్టి నాగరవి మాట్లాడుతూ, మానవతావాది శివన్నారాయణ ప్రజలకు సేవలందించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.



గొల్లగూడెంలో గౌడసంఘం ఆర్థిక సాయం

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : బుద్దాలపాలెం శివారు గొల్లగూడెంలో అనారోగ్యంతో కాలు పోగొట్టుకున్న కాగిత సుబ్బారావుకు గౌడ సంఘం పెద్దలు రూ 21 వేలు, గీత బంధు ట్రస్టు నుంచి రూ.10 వేలు అందజేశారు. కుక్కల సత్యనారాయణ, సింహాద్రి రాంబాబు, పడమట రామ్మోహన్‌రావు, కొనకళ్ళ భాను, కట్టా దుర్గారావు, పామర్తి లక్షణ్ తదితరులు పాల్గొన్నారు.





సాంబశివరావు మాస్టారును సన్మానిస్తున్న రాజా కళాశాల పూర్వవిద్యార్థులు



వనసమారాధనలో ఎంపీకే, ఎన్టీఆర్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న బుద్ధప్రసాద్



ఈడేపల్లి జోడుగుళ్లలో హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

వైభవంగా కార్తీక వనసమారాధనలు

చల్లపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసం చివరి ఆదివారం కావటంతో కార్తీక వనసమారాధనలు వైభవంగా జరిగాయి. నడకుదురు పృద్వీశ్వరక్షేత్రం ఉసిరిక వనంలో వనసమారాధనలు నిర్వహించుకుని సందడిగా గడిపారు. చల్లపల్లి రాజా కళాశాల పూర్వవిద్యార్థుల అసోసియేషన్ ఆధ్వర్యంలో వనసమారాధన జరిగింది. విశ్రాంత ప్రిన్సిపాల్ టి.సాంబశివరావు, శిష్యుల ఆధ్వర్యంలో జరిగిన వనసమారాధనకు పూర్వవిద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చారు. బ్యాచ్‌ల వారీగా స్నేహితులు కలుసుకుని సంతోషాన్ని పంచుకుని ఉత్సాహంగా గడిపారు. ప్రెస్ డే సందర్భంగా వివిధ ప్రాంతాల్లో, హోదాల్లో ఉన్న జర్నలిస్టులు, పూర్వవిద్యార్థులను అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సాంబశివరావు మాస్టారును శిష్యులు సత్కరించారు. టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనసమారాధన జరిగింది. పృద్వీశ్వరక్షేత్రానికి తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని పూజ లు చేశారు.

పాత ఎడ్లంకలో చిట్టిబాబు ఆధ్వర్యంలో

అవనిగడ్డ రూరల్ : టీడీపీ మండల అధ్యక్షుడు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో పాత ఎడ్లంక మామిడితోటలో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో గ్రామాల్లో అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నా యన్నారు. కనపర్తి శ్రీనివాసరావు, మత్తి వెంకటేశ్వరరావు, రాయపూడి వేణుగోపాల్, మండలి వెంకట్రామ్, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, చందన నరసింహారావు, గుడివాడక శివరావు, చిరువోలు బుచ్చిరాజు, కూటమి నేతలు పాల్గొన్నారు. జిల్లాకు వంగవీటి రంగా పేరిట నామకరణం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌కు జనసేన నాయకులు బుల్లెట్ ధర్మారావు తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు.



రామలింగేశ్వరస్వామికి ద్రాక్షాభిషేకం

నాగాయలంక : శ్రీరామపాదక్షేత్రంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం భక్తులు ద్రాక్షాభిషేకం చేశారు. భక్తులు పుష్కర ఘాట్‌లో పుణ్యస్నానాలు చేసి కార్తీక దీపాలను వెలిగించారు. దీపాలను దొప్పలలో పెట్టి నదిలోకి వదిలారు. రామలింగేశ్వర స్వామివారిని దర్శించుకుని ఆలయ కమిటీ ఛైర్మన్ ఆలూరి శ్రీనివాసరావు, ఉప్పల లీలా కృష్ణ ప్రసాద్ పర్యవేక్షించారు.

ఉభయ ముక్తీశ్వరస్వామి ఆలయంలో

వేకనూరు ఉభయ ముక్తీశ్వరస్వామి ఆలయంలో వనస మారాధనలో మహిళలు గోమాతకు, ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో మహాపడిపూజ జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు కులమతాలకతీతంగా పాల్గొన్నారు. పది వేల మంది అన్నసమారాధనలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ఆలయంలో ఉభయ ముక్తీశ్వరస్వామికి పూజలు చేశారు.

బందరులో రుద్రహోమం

మచిలీపట్నం టౌన్ : కార్తీకమాసం సందర్భంగా ఈడేపల్లి విశ్వేశ్వర, వెంకటాచల స్వామి దేవస్థానంలో ఆదివారం లక్ష మల్లెలతో అర్చన చేశారు. వేదపండితులు రుద్రహోమం నిర్వహిం చారు. దేవస్థానం ఛైర్మన్ దేవనూరి వీరబాబు, సభ్యు లు తోట పవన్, నాగవెంకటదుర్గాప్రసాద్, అద్దేపల్లి విశ్వేశ్వర శాస్త్రి, చింతా శ్రీనివాస్, సూరగాని నాగమణి, జన్ను వెంకటేశ్వరరావు, దింట కుర్తి వరప్రసాద్, కొండపర్తి రామాచార్యులు, గడ్డం రాజు, గొర్రెపాటి గోపీచంద్, పల్లపాటి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. బందరు టూ వీలర్స్ మెకానిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నం వీరరాఘవయ్య కల్యాణ మండపంలో జరిగిన కార్తీక వనసమారాధనలో టీడీపీ సీనియర్ నేత గోపీచంద్ పాల్గొన్నారు. గడ్డం రాజు, జి. సత్యనారాయణ, శారద, మహమ్మద్ దావూద్, దాసరి శివ నాగేంద్రం, రాసంశెట్టి సాంబశివరావు, మాదివాడ రాము, కొట్టె వెంకట్రావు, కార్పొరేటర్ దింటకుర్తి సుధాకర్ పాల్గొన్నారు. పెడన : పెడన విశ్వభారతి హైస్కూల్‌లో ఆదివారం కార్తీక వనసమారాధన నిర్వహించారు. ప్రిన్సిపాల్ అనుమకొండ గౌరీప్రసాద్ అప్పా నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాల మైదానం అభివృద్ధికి సహకారం : ఎమ్మెల్యే మండలి

అవనిగడ్డ రూరల్ : అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీకళాశాల క్రీడా మైదానం అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. పులిగడ్డ ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనసమారాధనలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మరో అతిథి మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ, గుర్రపు చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని సూచించారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఎస్‌బీకే ట్రస్టు కన్వీనర్ సనకా చూటీ, యువనేత వెంకట్రామ్, వాకర్స్ నేతలు పర్చూరి రాఘవేంద్రరావు, కొండవీటి మురళి, వడ్లమూడి శశికుమార్, ఆర్టీసీ డీఎం కె.హనుమంతరావు పాల్గొన్నారు. వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ఆర్.రాఘవరావు పర్యవేక్షించారు.

సాయి మందిరంలో లక్ష దీపోత్సవం 20న

నాగాయలంక, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : భావదేవరపల్లిలోని విఘ్నేశ్వర, దత్తాత్రేయ సమేత షిర్డి సాయిబాబా సత్సంగ సమాధి మందిరంలో కార్తీక అమావాస్య సందర్భంగా ఈనెల 20వ తేదీ గురువారం సాయంత్రం 6 గంటలకు లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త తుటారం చక్రవర్తి తెలిపారు. భక్తులు విరివిగా విచ్చేసి పవిత్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన భక్తులను కోరారు.

నోటీసు

మహారాజశ్రీ అవనిగడ్డ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
O.S.No:13/25; IA 336/25; IA 337/25
బిట్వీన్:
అరిగ లలిత కుమారి వగైరా ...వాదులు
మరియు
అరిగ వర ప్రసాద్‌బాబు వగైరా ...ప్రతివాదులు
1వ ప్రతివాది: అరిగ వర ప్రసాద్‌బాబు, S/o. సుబ్బారావు, R/o. శీతాయిలంక, అవనిగడ్డ మండలం, కృష్ణాజిల్లా.

పై నెంబరు దావా మరియు IA 336/25; IA 337/25లలో కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం 1వ ప్రతివాదిగా, మరియు 1వ రెస్పాండెంట్‌గా దావా సమన్లు, మరియు పిటీషన్‌లో నోటీసు నిమిత్తం ది:19-11-25వ తేది పై కోర్టు వారి ఎదుట వాయిదా అయిఉన్నది. కావున ఏమైన అక్షేపణలు ఉన్న యెడల ది:19-11-25 తేదిన ఉదయం 10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా హాజరు అయ్యి అక్షేపణలు తెలుపుకోగలరు లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

MATHI VENKATESWARA RAO, M.A., BL,
Advocate, Avanigadda.
Cell:- 94403 68858
వాదుల తరుపున న్యాయవాది



కవన విజయంలో మాట్లాడుతున్న డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ



కవి సమ్మేళనంలో సూర్యనారాయణ, పద్మ, ఝాన్సీ, మాల్యాద్రి



వ్యాసరచన పోటీల విజేతలు

సామాజిక చైతన్యం తెచ్చే కవితలు రాయాలి

మచిలీపట్నం టౌన్, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : కవులు సామాజిక చైతన్యం తీసుకువచ్చే కవితలు రాయాలని వాఙ్మయి వ్యవస్థాపకుడు డాక్టర్ చింతలపాటి మురళీకృష్ణ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం రాత్రి కవనవిజయం కార్యక్రమం జరిగింది. చింతలపాటి మురళీకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రపంచ తెలుగు రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు ముఖ్యఅతిగా పాల్గొన్నారు. కలిదిండి రాంబాబు, గుడిపూడి రాధికారాణి, కారుమూరి రాజేంద్రప్రసాద్, మేడిశెట్టి యోగేశ్వరరావులు తమ కవితలు వినిపించారు. కవులకు డిప్యూటీ లైబ్రేరియన్ బీరం వెంకటరమణ పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యంలో సాహిత్య క్విజ్ నిర్వహించారు. అంబటిపూడి సుబ్రహ్మణ్యం క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించారు. కవులు గ్రూపు లీడర్లుగా వ్యవహరించారు. వివిధ కావ్యాల్లోని అంశాలను ఆధారంగా చేసుకుని క్విజ్ నిర్వహించారు.

ఇష్టపడి చదివితే విజయాలు సులభం

మచిలీపట్నం టౌన్ : ఇష్టపడి చదివితే విజయం సునాయాసమని ప్రముఖ మోటివేటర్ విడియాల చక్రవర్తి అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విడియాల చక్రవర్తి మాట్లాడుతూ, విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ గ్రంథపఠనంపై దృష్టి సారించాలన్నారు. డిప్యూటీ లైబ్రరియన్ బీరం వెంకటరమణ పాల్గొన్నారు.

గ్రంథాలయాల్లో పోటీలు

ఘంటసాల : జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కొడాలి గ్రంథాలయం వద్ద ఆదివారం విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. గ్రంథాలయ అధికారి మేడంకి సుబ్బారావు కంప్యూటర్‌పై అవగాహన కల్పించారు. పి.శేషగిరిరావు, గ్రామస్థులు పాల్గొన్నారు. ఘంటసాలలో గ్రంథాలయ అధికారి శరత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. శరత్ కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయాలను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. **చల్లపల్లి** : చల్లపల్లి శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల మూడో రోజు ఆదివారం చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. విద్యార్థినిలు పెద్ద సంఖ్యలో పోటీల్లో పాల్గొన్నారు. చల్లపల్లి గురుకుల పాఠశాల, ఎస్సార్‌వైఎస్పీ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. గ్రంథాలయాధికారి కె.గణేష్‌కుమార్, బి.పాండురంగారావు, టీచర్ పద్మజ పర్యవేక్షించారు. **గూడూరు** : గ్రంథాలయ మహోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లవోలు గ్రంథాలయంలో హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోవాడ ప్రశాంతి పాల్గొన్నారు. గ్రంథాలయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రముఖ ఉపాధ్యాయుడు రాసంశెట్టి భావనారాయణ, కె.ఆర్.కె.గాంధీ, గ్రంథాలయ అధికారి రవి, సిబ్బంది పాల్గొన్నారు. **పెడన** : పెడన గ్రంథాలయంలో విద్యార్థులకు ఆంగ్ల సామర్థ్య పోటీలు జరిగాయి. బళ్ల మల్లిఖార్జునప్రసాద్ పర్యవేక్షణలో గ్రంథాలయాధికారి షేక్ కాలేషా పోటీలు నిర్వహించారు.

అలరించిన కవి సమ్మేళనం

అవనిగడ్డ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : సాహిత్యం సమాజాన్ని ప్రతిబింబిస్తుందని ప్రముఖ కవయిత్రి సింహాద్రి పద్మ అన్నారు. సమాజ పురోగతికి ఉపయోగపడేది నిజమైన సాహిత్యమన్నారు. అవనిగడ్డ గ్రేడ్-1 గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రం థాలయ వారోత్సవాల మూడోరోజు ఆదివారం కవి సమ్మేళనం జరిగింది.

రచయిత్రి పద్మ ముఖ్యఅతిథిగా పాల్గొని వర్తమాన సాహిత్యంపై మాట్లాడారు. అమ్మ కవితను చదివి విన్పించారు. బంగారు బాల్యం అంశంపై జి.సూర్యనారాయణ, మనసే మందిరం అంశంపై దీవి ఝాన్సీ, స్మార్ట్ ఏలియన్ అంశంపై జి.మాల్యాద్రి కవితలు వినిపించారు. గాయకుడు కె.చంద్రశేఖర్ మహిళలపై అత్యాచారాలపై రాగయుక్తంగా పాడి విన్పించారు ప్రజాకవి అందెశ్రీ నివాళు లర్పించారు. పోస్టుమాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు, లెక్చరర్ డి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. గ్రంథాలయాధికారి ఆలేటి ప్రభ కవులను సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.



చంద్రబాబు దార్శనికత, లోకేశ్ కృషితోనే పెట్టుబడులు

టీడీపీ నేత, పారిశ్రామిక వేత్త బొబ్బా గోవర్ధన్

అవనిగడ్డ, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి): చంద్రబాబు దార్శనికత, ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషితోనే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయని టీడీపీ నేత , పారిశ్రామిక వేత్త బొబ్బా గోవర్ధన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విశాఖపట్నంలో జరిగిన సీఐఐ పెట్టుబడిదారుల భాగస్వామ్య సదస్సులో రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు రావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

విజన్ ఉన్న నేతలు అధికారంలో ఉంటే రాష్ట్రం అభివృద్ధిపథంలో ముందుకు సాగుతుందనడానికి విశాఖపట్నంలో జరిగిన సీఐఐ సదస్సే నిదర్శనమని గోవర్ధన్ పేర్కొన్నారు. లోకేశ్ కృషితో రాష్ట్రం నేడు డేటా రాజధానిగా మారబోతుందని, తద్వారా ప్రపం చ చిత్రపటంలో రాష్ట్ర ప్రతిష్ట పెరుగుతుందన్నా ఆశాభావం వ్యక్తం చేశారు.



వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు

చల్లపల్లి, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి శుక్లాల వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ మోహన్‌రావు కంటి పరీక్షలు నిర్వహించి 39 మందికి ఐవోఎల్ ఆపరేషన్లు అవసరమని గుర్తించారు. అమరావతి కంటి ఆసుపత్రిలో ఈనెల 17, 18 తేదీల్లో ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. డాక్టర్ మణికంఠ 67 మందిని పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వాసవీ క్లబ్ నేతలు గోళ్ల వెంకటరత్నం, దింటకుర్తి జ్యోతి, గోళ్ల ద్రోణ పూర్ణచంద్రావు, మలిశెట్టి చెంచురాములు, నంబూరు కుసుమ, వరదా రాజశేఖర్, సత్యవాణి, కిరణ్, గణపతి తదితరులు సేవలందించారు.

200 మందికి వైద్యపరీక్షలు

బంటుమిల్లి, నవంబరు 16(ఆంధ్రజ్యోతి): అర్తమూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం దివ్యశంకర్ చిల్డ్రన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన పోలగాని రెడ్డియ్య ఆధ్వర్యంలో దాదాపు 200 మందికి ఈసీజీ, రక్తపరీక్షలు, సాధారణ పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ జేవీవీ శంకరరావు, పి.నవీన్‌రంగనాద్, ఆశాజ్యోతి, డాక్టర్ కె. మురళీకృష్ణ, సిబ్బంది సేవలందించారు.

సూర్యనారాయణస్వామి శాంతికల్యాణం

అవనిగడ్డరూరల్ : వేకనూరులో సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో శాంతి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. పాకలపాటి రామచంద్రరావు బ్రహ్మత్వంలో బాడిగ విశ్వేశ్వరరావు - శ్రీవాణి దంపతులు, బెల్లంకొండ రాంబాబు - లక్ష్మీ కామేశ్వరి దంపతులు పీటల మీద కూర్చుని పూజలు చేశారు. తుంగల సుబ్బారావు - దేవకీదేవి దంపతుల ఆర్థిక సాయంతో అన్నసమారాధన జరిగింది. తుంగల వీరవసంతరావు - ఇందిరా దంపతులు పర్యవేక్షించారు.

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE

» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259777

PLOT FOR SALE

» విజయవాడ గొల్లపూడి, కంచికచర్ల, పరిటాల ఇబ్రహీంపట్నం, గన్నవరం పరిసర ప్రాంతాల్లో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించండి. : 93947 17262
AJB-259763

స్థలం అమ్మకం

» విజయవాడ, ఏలూరు రోడ్డును ఆనుకొని SRR కాలేజి ప్రక్కన 480 చ.గ స్థలం, పడమర ఫేస్ అమ్మకమునకు కలదు. సంప్ర సెల్ : 93999 96959, 93934 75164
AJB-259810

TO-LET COMMERCIAL

» విజయవాడ BRTS రోడ్ ఉత్తర ఫేసింగ్ 1st & 2nd ఫ్లోర్, 3620 sft. ఆఫీసులకు, బ్యాంక్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర : సెల్ : 93999 96959, 93934 75164
AJB-259811

DISTANCE EDUCATION

» శ్రీనివాస డిస్టెన్స్ ఎడ్యుకేషన్: 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc., M.Com, MBA, MCA. ✆ 99493 08940
AJB-235793

CHANGE OF SURNAME

» I, YARLAGADDA ARUNA KATYAYANI (Old Surname), W/o.Yarlagadda Bala Subrahmanyam, R/o.D.No.14-352A, Edepalli, Machilipatnam-521001, Krishna District, A. P, India. I have Changed My SURNAME As CHITTURI ARUNA KATYAYANI (New Surname). Here After My Surname Is Known As CHITTURI ARUNA KATYAYANI For All Purposes.
AJB-1579

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నిర్మించబడిన /క్లెయిమ్స్‌కు, వచ్చే వ్యతిరేక మోసాలకు ప్రకటనదారులతో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడిపిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ. 220/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

మీ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులకు ఆంధ్రజ్యోతిలో ప్రకటనల ద్వారా తెలియజేయండి.

లీగల్ ప్రకటనలు
జన్మదిన, వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు
ఎటువంటి ప్రకటనకైనా ఆంధ్రజ్యోతిని సంప్రదించండి.
అంతిమయాత్ర, వర్ధంతి, జయంతి
క్లాసిఫైడ్స్

పూర్తి వివరములకు సంప్రదించండి: ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా. సెల్ : 99854 11609

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737